తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
హైదరాబాద్
ఆదివారం
10 నవంబర్2024
సంపుటి : 02
సంచిక : 146
పేజీలు : 12
వెల రూ.5.00
Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలో
# అంతా దోపిడీ

- 370 పునరుద్ధరణపై కాంగ్రెస్‌కు ఎందుకు ప్రేమ
- దేశమంతా ఒక్కటిగా ఉండడం ఇష్టం లేని కాంగ్రెస్
- ఎటిఎంలుగా మారిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు
- అప్రమత్తంగా లేకపోతే మహారాష్ట్రను దోచేస్తారు
- ఇక్కడి ప్రజల ఆశీస్సులు బిజెపికే
- మహారాష్ట్ర ప్రజల సొంతింటి కల నెరవేరుస్తాం
- మహారాష్ట్ర ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు

తరంగాలు ముంబై,
ఆర్టికల్ 370ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడు తోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశ్నించారు. దేశమంతా ఒక్కటిగా ఉండడం వారికి ఇష్టం లేదన్నారు.

-మిగతా 2 లో



## రైతులపై రేవంత్‌ది బస్మాసుర హస్తం

- ధాన్యం కేంద్రాల్లోనే మొలకలొస్తుంటే సీఎంకు సిగ్గులేదా..?
- రైతులంటే ఎందుకంతా చులకన..?
- వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

తరంగాలు భువనగిరి,
25 రోజులుగా వరి కొనుగోలు కేంద్రాల వద్దనే ఉండటంతో అక్కడే వాటికి మొలకలొస్తున్నాయని, వాటిని చూసైనా సీఎం రేవంత్‌కు సిగ్గు అనిపించడం లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ౧ైతులపై కాంగ్రెస్ బస్మాసుర హస్తంగా మారిందన్నారు. యాదాద్రి జిల్లా

-మిగతా 2 లో



## 11,13 తేదీల్లో కుండపోత వర్షాలు

అల్ప పీడనం వాయుగుండంగా మారే అవకాశం

చెన్నై,
బంగాళాఖాతంలో రెండు రోజుల్లో అల్ప పీడనం ఏర్పడనుందని వాతావరణ కేంద్రం అధికారులు ప్రకటించారు. ఈ అల్ప పీడనం వాయుగుండంగా మారే అవకాశాలుండటంతో రాష్ట్రంలో పలు చోట్ల చెదురుమదురుగా వర్షాలు కురుస్తాయన్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 11, 13 తేదీల్లో రాజధాని నగరం చెన్నైలో పలు చోట్ల కుండపోత వర్షం కురిసే అవకాశముందని తెలిపారు. ఇక ఈశాన్య బంగళాఖాతంలో ఏర్పడనున్న అల్ప పీడనం రెండరోజుల్లో పడమటి దిశగా

-మిగతా 2 లో

## ప్రధాని మోడీ అబద్ధాల ప్రచారం ఆపాలి



- ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్సు
- పేదలకు విద్యుత్ సబ్సిడీ 500 కు గ్యాస్ ఇస్తున్నాం
- గత ప్రభుత్వం విధానాల వల్లే తెలంగాణలో నిరుద్యోగం
- కేంద్రం విధానాలతోనే రైతుల ఆత్మహత్యలు
- అప్పటి వరకు నిజాలు చెబుతూనే ఉంటాం
- మహారాష్ట్ర ప్రచారంలో సీఎం రేవంత్

తరంగాలు ముంబై,
మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ.. తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని అబద్దాలు చెబుతున్నారని విమర్శించారు. ఆయన అబద్దాలు మాననంత వరకు నిజాలు చెబుతూనే ఉంటామని అన్నారు. తెలంగాణలో ఇచ్చిన అన్ని హామీలు నేరవేరుస్తున్నామని.. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రధాని మోడీ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. విభజన

-మిగతా 2 లో



## కుల గణనపై మి వైఖరేంటి

మీరు దేశంలో దీనిని చేపడతారా లేదా ఎంపి లక్ష్మణ్‌కు మంత్రి పొన్నం సవాల్

హైదరాబాద్,
కులగణనపై మీ అభిప్రాయం ఏమిటో స్పష్టంగా చెప్పాలని కాంగ్రెస్ పార్టీ బిజెపిని డిమాండ్ చేసింది. బిసిల పట్ల మీ వైఖరేంటో చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. కుల గణనకు బీజేపీ అనుకూలమా కాదా అన్నది ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ డా. లక్ష్మణ్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. దేశవ్యాప్తంగా సర్వే చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి

-మిగతా 2 లో



## పిత్రుస్వామ్యం ఉందని నిందించొద్దు

అలా అయితే ఇందిర ప్రధాని ఎలా అయ్యారు కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్

బెంగళూరు,
పితృస్వామ్యం ఉందని నిందించొద్దని, అలా అయితే ఇందిర ప్రధాని ఎలా అయ్యారని మహిళా సాధికారత, పితృస్వామ్యంపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. పితృస్వామ్యం మహిళ ఎదుగుదలను

-మిగతా 2 లో




## ఇక భవిష్యత్ అంతా పర్యాటకానిదే

-ప్రముఖ పాత్ర పోషించనున్న సీ ప్లేన్ పర్యాటకం
-విజయవాడలో సీప్లేన్ పర్యాటకం ప్రారంభం
-సీ ప్లేన్‌లో మంత్రులతో కలసి శ్రీశైలం చేరిక
-టిటిడి తరహాలో శ్రీశైలం అభివృద్ధికి ప్రకటన
-ఎపి సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

తరంగాలువిజయవాడ/శ్రీశైలం,నవంబర్9(ఆర్ఎన్ఎ
భవిష్యత్ అంతా పర్యాటకానిదేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భవిష్యత్‌లో ఏ ఇజం ఉండదు.. టూరిజం ఒక్కటే ఉంటుందని పేర్కొన్నారు.

-మిగతా 2 లో

## పాలన అంటే ఆషామాషీ కాదు

- వాన్ని లోపలేద్దా..వీన్ని లోపలేద్దాం అంటే కుదరదు
- మళ్లీ వందశాతం అదికారంలోకి రావడం ఖాయం
- 11 నెలల కాంగ్రెస్ పాలనతో ఏం కోల్పోయామో ప్రజలు గుర్తించారు
- పాలకుర్తి నియోజకవర్గ నేతలతో మాజీ సిఎం కేసిఆర్ మాటామంతీ



తరంగాలుగజ్వేల్,
ఈ పదకొండు నెలల కాంగ్రెస్ పాలనలో ఏం కోల్పోయారో తెలంగాణ ప్రజలకు తెలిసొచ్చిందని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. మళ్లీ భారాస అధికారంలోకి వస్తుందని, రావాలని కూడా ప్రజలు చెబుతున్నారని తెలిపారు.

-మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper

# కాంగ్రెస్ పాలిత రాష్ట్రంలో అంతా దోపిడీ

(మొదటి తరువాయి)

అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను ఎటిఎంలుగా మార్చు కుందని దుయ్యబట్టారు. మహారాష్ట్ర ఎన్నికలుసమీపిస్తుండడంతో ప్రధాని నరేంద్ర మోదీ విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా నాందేడ్‌లో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని కాంగ్రెస్ పై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర ప్రజలు భాజపా, మహాయుతికూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. మహాయుతి ప్రభుత్వం మాత్రమే రాష్ట్రంలో వేగవంతమైన పురోగతిని తీసుకొస్తుం దన్నారు. ప్రతిపక్షం మహా వికాస్ అఘాడీ(ఓ÷ఎం) అంటే అవినీతి, వేల కోట్ల రూపాయల కుంభకోణాలకు కేంద్రమని ఆ కూటమి అధికారంలోకి వస్తే రాష్ట్ర భవిష్యత్తు కుంటుపడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని..నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ..రాజ్యంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా.అంబేద్కర్‌పై కాంగ్రెస్‌కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు. అభివృద్ధి చెందిన దేశాల వరుసలో భారత్‌ను నిలబెట్టడానికి భాజపా, దాని మిత్రపక్షాలు కృషి చేస్తున్నాయని..ఇది దేశ ప్రజలకు తెలుసని అందుకే అన్ని రాష్ట్రాల ప్రజలు భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలకు మద్దతిస్తున్నారని తెలిపారు. హరియాణా ఎన్నికల్లో జరిగిందే మహారాష్ట్రలోనూ పునరావృతం అవుతుందని మోదీ పేర్కొన్నారు. తాము అధికారం లోకి వస్తే మహిళా సాధికారతే లక్ష్యంగా మరిన్ని పథకాలు తీసుకువస్తామని హామీ ఇచ్చారు. 288 శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు. ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా ఆ రాష్ట్రం పార్టీ 'షాహీ పరివార్'కు ఎటిఎంగా మారుతుంటుందని ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ఆరోపించారు. ఈ నెల 20 నాటి

మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి అకోలాలో ఒక ప్రచారం ర్యాలీలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ, రాష్టాన్ని కాంగ్రెస్ ఎటిఎం కానివ్వబోమని స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపు కోసం కాంగ్రెస్ అంత ఎక్కువగా అవినీతికి పాల్పడుతున్నప్పుడు అధికారంలో ఉంటే ఆ పార్టీ ఎంత అవినీతిమయంగా ఉంటుందో ఎవరైనా ఊహించుకోవచ్చునని ప్రధాని అన్నారు. 'కాంగ్రెస్ ఎక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేసినా ఆ రాష్ట్రం పార్టీ షాహి పరివార్‌కు ఎటిఎంగా మారిపోతుంది. మహారాష్ట్ర ఎన్నికల కోసం కర్నాటకలోని మద్యం వ్యాపారుల నుంచి రూ. 700 కోట్లు బలవంతంగా వసూలు చేశారు. తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఆ షాహీ పరివార్ ఎటిఎంలుగా మారాయని మోడీ ఆరోపించారు. మహాయుతి మహిళల భద్రత, ఉద్యోగావకాశాలు, లడ్కీ బహిన్ యోజన విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తుండగా, కాంగ్రెస్, శివసేన (యుబిటి), శరద్ పవార్‌కు చెందిన ఎన్‌సిపి (ఎస్‌పి)తో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) 'అవినీతి పత్రం'తో వచ్చిందని ఆయన పేర్కొన్నారు. 'ఎంవిఎ అంటే అవినీతి, టోకెన్ డబ్బు, బదలీ నియామక వ్యాపారం అనేదని మొత్తం దేశానికి తెలుసు' అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్‌ను ప్రధాని మరింతగా తూర్పారపడుతూ, పార్టీ షాహీ పరివార్ ఎన్నడైనా బాబాసాహెబ్ అంబేద్కర్ 'పంచ్‌తీర్థ్'ను సందర్శించారా అని తాను సవాల్ చేస్తున్నానని చెప్పారు. మధ్య ప్రదేశ్‌లోని మ్హౌలోని అంబేద్కర్ జన్మస్థలం, యుకెలో ఆయన చదువుకున్నప్పుడు లండన్‌లో ఆయన బస చేసిన ప్రదేశం, నాగ్‌పూర్‌లో ఆయన బౌద్ధమతం స్వీకరించిన దీక్ష భూమి, ఢిల్లీలోని ఆయన 'మహాపరినిర్వాణ్ స్థల్', ముంబయిలోని 'చైత్య భూమి'ని ఉద్దేశించి మోడీ 'పంచ్‌తీర్థ్' పదం ప్రస్తావించారు. 'బాబాసాహెబ్ దళితుడు కనుక, రాజ్యాంగం రూపకల్పన ఘనత ఆయనకు దక్కినందున ఆయనను వారు ద్వేషిస్తారు. బాబాసాహెబ్ నాకు, బిజెపి, నా ప్రభుత్వానికి ఒక స్ఫూర్తిదాత. ఆయన వారసత్వ సంపదకు సంబంధించిన ప్రదేశాలను మా ప్రభుత్వం అభివృద్ధి చేసింది. మా యుపిఐకి భీమ్ యుపిఐ అని నామకరణం చేశాను' అని మోడీ తెలియజేశారు. కులాలు, మతాలను పరస్పరం వైరి వర్గాలుగా మార్చడం, దళితులు, వెనుకబడిన వర్గాలు సమైక్యం కాకుండా నిరోధించడం కాంగ్రెస్ గేమ్ ఎ÷-లాన్ అని, అయితే, 'ఏక్ హై తో సేఫ్ హై' అనే మంత్రాన్ని అనుసరించి హర్యానా ప్రజలు ఆ కుట్రను భగ్నం చేశారని మోడీ అన్నారు. దేశం దుర్బలంగా ఉంటేనే తాను పటిష్ఠం కాగలనని కాంగ్రెస్‌కు తెలుసు అని ఆయన పేర్కొన్నారు. గడచిన రెండు విడతలలో తన ప్రభుత్వం నాలుగు కోట్ల మందిపేద ప్రజలకు ఇళ్లు సమకూర్చగలిగిందని, మరి మూడు కోట్ల ఇళ్లు నిర్మించనున్నదని మోడీ తెలిపారు, తన మూడవ విడతలో మహారాష్ట్రలోని వాధవాన్ రేవుతో సహా అనేక లక్షల కోట్ల రూపాయల ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతోందని, అది పూర్తి అయితే దేశంలోనే అతి పెద్దది అవుతుందని ప్రధాని మోడీ చెప్పారు.

# ప్రధాని మోడీ అబద్దాల ప్రచారం ఆపాలి

(మొదటి తరువాయి)

రాజకీయాలతో ప్రజల మధ్య బీజేపీ చిచ్చు పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంల మీటింగ్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోడీ అబద్దాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ నేరవేరుస్తామని స్పష్టం చేశారు. రైతులకు హామీ ఇచ్చిన మేరకు 22 లక్షల మంది రైతులకు రూ.17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని తెలిపారు. రైతులపై ప్రధాని మోడీ వేసిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాక ఆయన పోస్ట్ డిలీట్ చేశారని అన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. రైతులకు సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నాం.. సామాజిక న్యాయం కోసం రాష్ట్రంలో కులగణన చేపట్టామని పేర్కొన్నారు. హామీల వివరాలు కావాలంటే ఇవ్వడానికి మేం సిద్ధమని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రకటించారు. దేశంలోనే ఎక్కువ రైతు ఆత్మహత్యలు మహారాష్ట్రలో నమోదు అవుతున్నాయని మహాయతి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర అంటే శివాజీ మహారాజ్ గుర్తుకు వస్తారని అన్నారు. ఈ ఎన్నికల్లో మహా వికాస్ అఘాడీ కూటమిని గెలిపించాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలు కానీ హామీలు ఇచ్చిందని మోదీ అన్నారు. మహారాష్ట్ర భాజపా నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ప్రధాని కాంగ్రెస్ గ్యారంటీల అమలుపై అబద్దాలు చెబుతున్నారు. ఆయన అబద్దాలు చెప్పడం మానుకోకపోతే మేం నిజాలు చెబుతూనే ఉంటాం. మహారాష్ట్ర ప్రజలకు 6 గ్యారంటీల అమలుపై నిజాలు చెప్పేందుకు వచ్చా. ఇక్కడ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమాన్ని మరిచాయి. నల్ల చట్టాలు తెచ్చి అదానీ, అంబానీలకు మేలు చేయాలని మోదీ భావించారు. సామాజిక న్యాయం అందించేందుకు తెలంగాణలో కులగణన చేపట్టాం. దేశ చరిత్రలో మహారాష్ట్రకు ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడికి రావాల్సిన 17 మెగా ప్రాజెక్టులు గుజరాత్‌కు వెళ్లాయి. ఇక్కడి ప్రజలను మోసం చేసిన భాజపాను ఎన్నికల్లో ఓడించాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# పాలన అంటే ఆషామాషీ కాదు

(మొదటి తరువాయి)

పాలకుర్తి నియోజకవర్గ భారాస నేతలతో కసీఆర్ ఫామ్‌హౌజ్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారాస నేతలు హైరానా పడాల్సిన అవసరం లేదన్నారు. సమాజాన్ని నిలబెట్టి, నిర్మాణం చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం.. కూలగొడతామని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతోందని మండిపడ్డారు. ప్రజలు బాధ్యత ఇస్తే.. అంతే బరువుతో సేవ చేయాలన్నారు. గతంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకంటే 90 శాతం ఎక్కువే చేశామని కేసీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఈ సందర్భంగా కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 శాతం విజయం మనదే అని తెలిపారు. ఎర్రబెల్లి దయాకర్ రావు వెంట పలువురు నేతలు వచ్చి కెసిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. ఏం కోల్పోయారో ప్రజలకు అర్థమైందని అన్నారు. చాలా గ్యాప్ తరువాత పార్టీ కార్యకర్తలతో మాట్లాడిన గులాబీ దళపతి కేసీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురించి తనదైన శైలిలో కామెంట్స్ చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు పూర్తయ్యిందని.. ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థమైందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారని గులాబీ బాస్ కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు హైరానా కావాల్సిన అవసరం లేదన్నారు. పార్టీపై ప్రజలు చాలా విశ్వాసంతో ఉన్నారన్నారు. తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని కేసీఆర్ సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేశారు. పాలన అంటే ఒట్టి మాటలతో నడిచేది కాదన్నారు. అధికారంలోకి రాగానే వాణ్ణి లోపల వేయాలి.. వీన్ని లోపల వేయాలని బీఆర్ఎస్ చూడదన్నారు. 'ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలి. సమసమాజ నిర్మాణం చేయాలి. పది మందికి లాభం చేయాలి. ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ఎలా మాట్లాడుతున్నారో.. ఏం చేస్తున్నారో ప్రజలంతా గమనిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై కేసీఆర్ మండిపడ్డారు. అది చేస్తాం.. ఇది చేస్తామని పిచ్చి మాటలు తమకు రావా? అని కేసీఆర్ వ్యాఖ్యానించారు. ప్రజలు మీకు బాధ్యత ఇచ్చింది సేవ చేయడానికా? లేక మాటలతో కాలయాపన చేయడానికా? అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరును తూర్పార బట్టారు. తాము తమ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల కంటే 90 శాతం ఎక్కువే అమలు చేశామని కేసీఆర్ గుర్తు చేశారు. అడగని పథకాలు కూడా అమలు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో వందశాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని కేసీఆర్ ఉద్ఘాటించారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టిన భయపడాల్సిన పని లేదని పార్టీ శ్రేణులకు భరోసారి ఇచ్చారు. అరెస్టులకు, కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. లీగల్‌గా పోరాడుదామని పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. అందరూ కష్టపడి పని చేయాలని కార్యకర్తలు, నాయకులకు సూచించారు. నిజానికి తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయిన తరువాత కేసీఆర్ పూర్తిగా సైలెంట్ అయిపోయారు.

# పితృస్వామ్యం ఉందని నిందించొద్దు

(మొదటి తరువాయి)

అడ్డుకుంటే ఇందిరా గాంధీ ఏ విధంగా ప్రధానమంత్రి అయ్యారని ప్రశ్నించారు. బెంగళూరులో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో సమానత్వం ఉందని స్త్రీ, పురుష వివక్షత లేదన్నారు. మహిళా సాధికారతపై అడిగిన ప్రశ్నపై కేంద్రమంత్రి స్పందిస్తూ.. 'భారత్‌లో మహిళల ఎదుగుదలను పితృస్వామ్యం అడ్డుకుంటే.. మరి ఇందిరాగాంధీ ప్రధాని ఎలా అయ్యారు..? ఇలాంటివి విని మోసపోకండి. మీ కోసం మీరు నిలబడి, తర్కయుక్తంగా మాట్లాడితే. ఏ పితృస్వామ్యం మిమ్మల్ని, మీ ఎదుగుదలను అడ్డుకోలేదు' అని సీతారామన్ పేర్కొన్నారు. అయితే.. మహిళలకు తగిన సౌకర్యాలు కల్పించడం లేదని, దీని కోసం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు. భారత్‌లో ఆవిష్కర్తలకు ఉన్న అవకాశాలపై అడిగిన ప్రశ్నకు ఆమె బదులిచ్చారు. 'ప్రధాని మోదీ ఆవిష్కర్తలకు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించారు. కొత్త ఆవిష్కరణల కోసం కేంద్రం కృషి చేస్తోంది. అది మాత్రమే కాకుండా ఆవిష్కరణలకు తగిన మార్కెట్లను కనుగొనేందుకు కృషి చేస్తోంది' అని తెలిపారు. మొత్తం ప్రభుత్వ కొనుగోళ్లలో 40 శాతం ఎమ్ఎస్ఎమ్ఈల నుంచే వస్తున్నాయని వెల్లడించారు. దీనివల్లే 2 లక్షల స్టార్టప్‌లు పుట్టుకొచ్చాయని.. అందులో 130 యూనికార్న్‌లుగా అవతరించాయని అన్నారు.

# రైతులపై రేవంత్‌ది

## బస్మాసుర హస్తం

(మొదటి తరువాయి)

పోచంపల్లి మండల కేంద్రంతోపాటు రేవన్నపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాలను కిషన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. 20 రోజులైనా కాంగ్రెస్ సర్కారు ధాన్యం కొంటలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో కలెక్టర్‌కు ఆయన ఫోన్ చేశారు. అయితే స్విచ్ ఆఫ్ రావడంతో అడిషనల్ కలెక్టర్‌తో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సౌకర్యాలు కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ట్రాన్స్?పోర్టు, బస్తాలు, బస్తా సుతిల్?, హమాలీ చార్జీలు ఇలా మొత్తం కేంద్రమే రాష్ట్రానికి చెల్లిస్తుందన్నారు. సివిల్ సప్లయ్స్ డిపార్ట్‌మెంట్ సహా ఐకేపీ వారికి కూడా కేంద్రమే కమిషన్ ఇస్తున్నదని, రాష్ట్ర సర్కారు కొనుగోళ్ల కోసం ఒకవేళ బ్యాంకు నుంచి అప్పు తీసుకుంటే దాని వడ్డీ కూడా కేంద్రమే చెల్లిస్తుందని తెలిపారు. రైతుల ధాన్యం కొనడంలో రాష్ట్ర సర్కారుకు వచ్చిన ఇబ్బంది ఏంటి?' అని నిలదీశారు. స్థానిక అధికారులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులంటే అంత చులకనా.. అంత నిర్లక్ష్యమా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం వస్తే అందరు పరిగెత్తుతారు.. ఇదేనా రైతంటే ఈ ప్రభుత్వానికి గౌరవం అంటూ ఫైరయ్యారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చెప్పారు. ప్రభుత్వం ధాన్యం కాంటా చేయకపోవడంతో దళారులు తక్కువ ధరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొంటున్నారని విమర్శించారు. ఇంత జరిగినా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం ఏంటని అధికారులను నిలదీశారు. ధాన్యం దళారుల పాల్జేసుకుని నష్టపోవడమే రైతులకు దిక్కా అంటూ మందలించారు.

# 11,13 తేదీల్లో కుండపోత వర్షాలు

(మొదటి తరువాయి)

శ్రీలంక తీరం వైపు నెమ్మదిగా కదులుతుందని తెలిపారు. ఈశాన్య అరేబియా సముద్రం పరిసర ప్రాంతాల్లో లక్షద్వీపాల్లో ఉపరితల ఆవర్తనం నెలకొనడటంతో కన్నియాకుమారి, తిరునల్వేలి, తూత్తుకుడి జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపారు. ఈ నెల 10న కడలూరు, మైలాడుదురై, నాగపట్టినం, తంజావూరు, తిరువారూరు, పుదుకోట జిల్లాల్లో భారీగా వర్షాలు కురుస్తాయన్నారు. ఈ నెల 11, 13 తేదీల్లో చెన్నై, చెంగల్పట్టు కాంచీపురం, తిరువళ్లూరు, రామనాథపురం, పుదుకోట, తంజావూరు, తిరువారూరు, నాగపట్టినం, మైలాడుదురై, కడలూరు, విల్లుపురం జిల్లాల్లో, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాలలోనూ పలుచోట్ల కుండపోతగా వర్షాలు కురుస్తాయన్నారు. ఈ నెల 12న కన్నియాకుమారి, తిరునల్వేలి, తూత్తుకుడి, తెన్‌కాశీ, విరుదునగర్, మదురై, శివగంగ, రామనాథపురం, తంజావూరు, తిరువారూరు, నాగపట్టినం, కడలూరు, మైలాడుదురై తదితర జిల్లాల్లో చెదురుముదురుగా వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పారు.

# కుల గణనపై మి వైఖరేంటి

(మొదటి తరువాయి)

తెస్తారా లేదా అని నిలదీశారు. తెలంగాణలో కులగణన సర్వేపై లక్ష్మణ్ అభిప్రాయం చెప్పాలని ప్రశ్నించారు. శనివారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల కోసం కులగణన జరుపుతున్నామని బీజేపీ నేతలు అంటున్నారని అన్నారు. సర్వేను అడ్డుకోవాలని చూస్తే లక్ష్మణ్ ద్రోహిగా మిగిలిపోతారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయాలా వద్దా అని నిలదీశారు. బీజేపీ ఎన్నికల్లో పూర్తిగా మతం రంగును పూసిందని ఆరోపించారు. లక్ష్మణ్ మీద గౌరవం ఉండేదని, కానీ ఇప్పుడు ఆ గౌరవాన్ని పోగొట్టుకున్నారని అన్నారు. బలహీన వర్గాలను అవమానించే విధంగా లక్ష్మణ్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు బీజేపీ వ్యతిరేకమని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 'బీజేపీ నేతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. రాజస్థాన్‌లో రిజర్వేషన్ అమలు చేస్తుంటే హేమంత్ సొరేన్‌ను అరెస్ట్ చేశారు. వీపీ సింగ్ రిజర్వేషన్లు తెస్తే కమండలం పేరు మీద పదవి నుంచి తప్పించారు. బలహీన వర్గాలకు చెందిన మోదీ బీసీల కోసం పదేళ్లలో ఏమైనా చేశారా చెప్పాలి. తెలంగాణలో బీజేపీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పి బీసీ అధ్యక్షుడిని తీసేశారు. సివిల్ సొసైటీలో అందరి అభిప్రాయం తీసుకుని కులగణన చేస్తున్నాం. కులగణనకు అడ్డం పడటానికి బీజేపీ చాలా ప్రయత్నాలు చేస్తుంది. ప్రభుత్వం ఏ డాక్యుమెంట్ అడగట్లేదు. సమాచారాన్ని ప్రభుత్వం గోప్యంగా ఉంచుతుంది. బీఆర్ఎస్ సర్వే చేపట్టలేకపోయింది. మేము చేస్తున్నాం సహకరించండి. మూసీ పరివాహక ప్రాంత ప్రజల జీవన విధానం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రక్షాళన చేస్తున్నారు. మీరు చేయలేని ప్రక్షాళన మేము చేస్తున్నాం సహకరించాలి..

# ఇక భవిష్యత్ అంతా పర్యాటకానిదే

(మొదటి తరువాయి)

దేశంలో తొలిసారి పర్యాటకంగా 'సీ ప్లేన్' వినియోగం ఏపీ నుంచి ఆరంభం కానుంది. సీప్లేన్ పర్యాటకాన్ని చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. విజయవాడలోని పున్నమిఘాట్ నుంచి శ్రీశైలం వరకు సీఎం చంద్రబాబు, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు కేంద్ర, రాష్ట్రప్రభుత్వ అధికారులు ఇందులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. సాంకేతికత చాలా వేగంగా పెరుగుతోందని. దానిని పూర్తిగా వినియోగించుకోవాలి. ఐటీ అంటే ఆనాడు ఎగతాళి చేశారు. ఇప్పుడు ప్రపంచంలో ఎక్కడ చూసినా మనవాళ్లే ఉన్నారు. అనునిత్యం కొత్త ఆలోచనలు చేయాలి. రాబోయే రోజుల్లో విమానాశ్రయాలే కాకుండా సీప్లేన్ ద్వారా రవాణా సౌకర్యం లభిస్తుందని అన్నారు. రాష్ట్రంలో విధ్వంసమైన వ్యవస్థను బాగుచేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాం. ఎంత త్వరగా అనుకున్న ప్రగతిని సాధించాలనేదే ఆలోచిస్తున్నాం. గాడితప్పిన పరిపాలనను సరిచేయడమే నా లక్ష్యం. సీప్లేన్ ప్రయాణం.. వినూత్న అవకాశమిది. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలి. సంపద సృష్టిస్తేనే ఆదాయం పెరుగుతుందని గుర్తు చేశారు. ఏపీలోని రోడ్లను చూసి అవహేళన చేశారు. పోగొట్టిన బ్రాండ్‌ను తిరిగి తీసుకొచ్చే బాధ్యత తీసుకున్నాం. ప్రజలు గెలవాలి.. ఎన్డీయేకు ఓటేయాలని నేను, పవన్, నరేంద్ర మోదీ కోరాం. ఏపీ ప్రజలు గెలిచారు.. మన రాష్ట్రాన్ని నిలబెట్టారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ప్రజలు ఆక్సిజన్ ఇచ్చారని చంద్రబాబు పేర్కొన్నారు.తక్కువ సమయంలోనే అత్యున్నత స్థానానికి ఎదిగిన వ్యక్తి రామ్మోహన్ నాయుడు అని కేంద్ర మంత్రివర్గంలో అత్యంత యువకుడాయన అని కొనియాడారు.

# పక్కా ప్రణాళికతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే





**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**తరంగాలు ప్రతినిధి/ వరంగల్,నవంబర్ 9:** జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పక్కా ప్రణాళికతో నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. జిల్లాలో సుమారు 2 లక్షల 63 వేల కుటుంబాలు ( జిడబ్ల్యూఎంసీ, వర్ధన్నపేట, నర్సంపేట మునిసిపల్ అర్బన్ పరిధిలో 1,17,256 కుటుంబాలు, రూరల్ పరిధి 11 మండలాల్లో 1,45,882 ) కుటుంబాలున్నట్లు అంచనా ఉందన్నారు.ప్రతి ఇంటి సర్వేకు పటిష్ట ప్రణాళిక చేశామని జిల్లా కలెక్టర్ విచారించారు.శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర సర్వే ఇంటింటి కుటుంబ సర్వేపై సీఎస్ శాంతికుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జిల్లా కలెక్టర్లుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని తెలిపారు. ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్లు దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తామని తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేల ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడతాయని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని,అదే ఉత్సాహంతో సర్వే పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు. ఎన్యూమరేటర్లకు సర్వే పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని,హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు.ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని,సిబ్బంది నిబద్ధత,అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు.యావత్తు దేశం మన రాష్ట్రం చేపడుతున్న సర్వేను గమనిస్తుందని,నిబద్ధతతో పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని వివరించారు.ఈ దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి,ఇతర ఉన్న అధికారుల దృష్టికి తీసుకురావాలని,వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని,గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని,ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. వరంగల్ కలెక్టరేట్ నుండి ఈవీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా,ఇంచార్జి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సిపిఓ గోవిందరాజన్, సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం

**-శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ...**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్,నవంబర్ 09:** 13 నవంబర్ 2024 రోజున సప్తధాములో సమిష్టి శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలను 251 మంది జంటలతో ఉచితంగా అన్ని పూజా ద్రవ్యాలతో పాటు పూలు పండ్లు ఇతర సామాగ్రిని ట్రస్ట్ తరఫున సమకూర్చి లోక కళ్యాణం కోసం నిర్వహిస్తున్నామని శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ గోపీచంద్ తెలిపారు. శనివారం గురుదామంలో సమిష్టి శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ మేనేజింగ్ గోపీచంద్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని గత 12 సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పూజ గురుదేవులు శ్రీ సద్గురు శివానందమూర్తి దివ్య ఆశీస్సులతో ఆమోదంతోనే ఈ కార్యక్రమాలని అప్పుడు నిర్వహించడం మొదలుపెట్టినట్టు దీన్ని స్పందనగా తీసుకొని అన్ని ప్రాంతాల్లో వాడల్లో సమిష్టిగా అందరూ కూడి గణపతి నవరాత్రుల ఉత్సవాలలాగా అందరూ కూడా ఈ సామూహిక సత్యనారాయణ వ్రతాలను నిర్వహించాలని, దానివల్ల ఖర్చు తగ్గడమే కాకుండా అందరికీ ఒక భావన ఏర్పడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మరో ట్రస్టీ బండారు సాయి నారాయణ మాట్లాడుతూ మొత్తం పూజా ద్రవ్యాలు ఇతర ఏర్పాట్లు పూజారి ఇతర అన్ని ఏర్పాట్లతో పాటు ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి వచ్చే వందలాది మంది భక్తులకు ఉచితంగా మంచి భోజన సదుపాయం కల్పించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొనే దంపతులు తప్పనిసరిగా సాంప్రదాయ దుస్తుల్లో ఏమి తినకుండా స్నానం చేసి ఇంటి నుంచి ఇంట్లో పూసిన పూలు తీసుకొని రావాల్సిందిగా కోరారు. సకాలంలో రాని వారికి అవకాశం ఉండదని రిజిస్ట్రేషన్ లేని వారికి స్పాట్ రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పిస్తామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టీలు మాదారపు సదాశివుడు, రేపాల రామచందర్, గందె ఉమా శంకర్,పబ్బతి నరేష్ తదితరులు పాల్గొన్నారు.3

## స్వయం కృషి మహిళా వృద్ధాశ్రమానికి
# నిత్యవసర సరుకులు పంపిణీ

**-యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైస్ బ్యాగ్ చాలెంజ్ -135 లో భాగంగా వరంగల్ ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ మడత సృజన**


**- శ్రీనివాస్ గౌడ్ దంపతుల సహకారంతో 25కిలోల బియ్యం,నిత్యవసర సరుకులు అందజేత**




**తరంగాలు ప్రతినిధి/ వరంగల్, నవంబర్ 9:** స్వయం కృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమానికి యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యం,నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.వరంగల్ జిల్లా,నెక్కొండ మండలం, అప్పల్ రావుపేట గ్రామం 2009 బ్యాచ్ కీ చెందిన వరంగల్ ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ మడత సృజన పుట్టినరోజు సందర్భంగా వరంగల్ ఉమెన్ పోలీస్ కానిస్టేబుల్ మడత సృజన – శ్రీనివాస్ గౌడ్ దంపతుల సహకారంతో ములుగు రోడ్డు , హన్మకొండలో ఉన్న స్వయం కృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు రైస్ బ్యాగ్ చాలెంజ్ – 135 లో భాగంగా 25కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మడత సృజన – శ్రీనివాస్ గౌడ్ ,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ ,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్,అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్, సృజన, జ్యోతి,భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ )ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్,నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యానికి బాటలు వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

**-టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్, నవంబర్ 09:** పేదరిక నిర్మూలన కోసం ఇందిరా గాంధీ చేపట్టిన సంక్షేమ పథకాలను కొనసాగింపుగా తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సరికొత్త పథకాలకు శ్రీకారం చుట్టి ఇందిరమ్మ రాజ్యానికి బాటలు వేస్తున్నారని టీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను గడపగడపకు అందిస్తూ ఇందిరమ్మ కలలుగన్న రాజ్యాన్ని నిర్మించుకోవడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే అత్యుత్తమ స్థాయికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకువెళ్తారని వెంకట రమేష్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రత్యేక ఓటర్ నమోదును సద్వినియోగం చేసుకోవాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా...**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్,నవంబర్ 09:** ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. (స్వీప్)ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం - 2025 లో భాగంగా వరంగల్ జిల్లావ్యాప్తంగా శనివారం, ఆదివారం నవంబర్ 10 వ తేదీన ప్రత్యేక ఓటరు నమోదు నిర్వహిస్తున్నామని తెలిపారు. జనవరి 1వ తేదీ 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత,కొత్త ఓటర్ గా నమోదు చేసుకునేందుకు,మార్పులు సవరణకు, వెలువడిన ఓటరు జాబితాలో అభ్యంతరాల తెలిపేందుకు కోసం బూత్ లెవల్ ఆఫీసర్లు తమ బూత్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారన్నారు.నూతన ఓటరు గా నమోదుకు ఫామ్ -6, అక్టోబర్ 29 న విడుదల చేసిన ఓటర్ ముసాయిదా లో అభ్యంతరాల కోసం ఫారం - 7, సవరణలకు ఫారం - 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రజలు.ఆన్లైన్లో voters.eci.gov.in వెబ్సైటు ద్వారా కూడా దరఖాస్తూ చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు.

## చిన్నారులు రైనా రాయ్, శ్రేయాన్ని రాయ్ లను ఆశీర్వదించిన

**-వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య**



**తరంగాలు ప్రతినిధి/వరంగల్, నవంబర్ 9:** హనుమకొండ ఏ.ఆర్ మిలీనియం కన్వెన్షన్ లో జరిగిన కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కుమార్తె నూతన వస్త్రాలంకరణ, కుమారుడి పంచ కట్టు వేడుకల్లో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు, రైనా రాయ్, శ్రేయాన్ని రాయ్ లను ఆశీర్వదించారు.వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర సర్వే చేస్తున్నా వారిని ఆకస్మికంగా సందర్శించిన ప్రత్యేక అధికారులు



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఫారం లలో నమోదు ప్రక్రియను తిమ్మంపేట , ఏబీ తండా, దుర్గ్య నాయక్ తండా, రేగడి తండా, జఫర్ గడ్ గ్రామాలను ఆకస్మికంగా సందర్శించిన మండల ప్రత్యేక అధికారి రాధా కిషన్ , ఎంపిడిఓ , ఎన్యుమరేటర్ లు పాల్గొన్నారు.

తరంగాలు

## లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ మానవత్వం

**-బాధితుడికి ఆర్థిక సాయం**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ మానవత్వం చాటుకుంటూ పంతంగి సోమయ్యకి ఆర్థిక సాయం అందించారు. వివరాల్లోకి వెళితే, మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన సోమయ్య రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయం తగిలి, సికింద్రాబాద్ లోని ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. అయితే, చికిత్స ఖర్చులకై ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్న ఈ కుటుంబానికి శనివారం హాస్పిటల్ కు వెళ్లిన ఫౌండేషన్ ప్రతినిధి కర్నాటి నరేష్, సోమయ్య భార్య జ్యోతికి రూ.20,200 సాయం అందజేశారు. ఈ సందర్భంగా కర్నాటి నరేష్ మాట్లాడుతూ, మేము కొందరం ఒక వాట్సాప్ గ్రూపుగా ఏర్పడి ప్రతి నెల రూ.200 జమ చేస్తూ వచ్చిన నిధులను కష్టాల్లో ఉన్న కుటుంబాలకు సాయం అందించేందుకు ఉపయోగిస్తున్నాం, అని తెలిపారు.

# రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం





**-సన్న వడ్లకు ఎం.ఎస్.పి (కనీసం మద్దతు ధర) తో పాటు 500 బోనస్....**

**-రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది....**

**-రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు 500రూపాయల బోనస్**

**- టెస్కాబ్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు**

**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని నందనం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో గర్మిళ్లపల్లి, వెంకటాపూర్ గ్రామాల్లో చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్టేషన్ ఘనపూర్



నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్న వడ్లకు మార్కెట్ ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నట్లు దీని కోసం 25వేల కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం సమాకూర్చడం జరిగిందన్నారు. ఎలాంటి నిబంధనలు లేకుండా రైతులు ఎన్ని క్వింటాలు పండించిన 500 బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు. రెండు రకాల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దొడ్డు రకం,సన్న రకం వడ్లను వేరు వేరుగా కొనుగోలు చేయడం జరుగుతుంది. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రాల నిర్వహణకు సూచించారు. ధాన్యం అమ్మిన రైతులకు రెండు, మూడు రోజులలో డబ్బులు జమ చేసేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ,వివిధ శాఖల అధికారులు,సొసైటి డైరెక్టర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నల్గొండ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

**-మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ**

**-మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

సిపిఎం నల్గొండ జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2, 3, 4 తేదీలలో మిర్యాలగూడలో సీపీఎం నల్గొండ జిల్లా 21 వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహా సభలకు జిల్లాలోని 33 మండలాలు, 8 మున్సిపాలిటి నుండి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. డిసెంబర్ రెండో తేదీన మహా ప్రజాప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని చెప్పారు. నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసే శ్రీశైలం సురంగ మార్గం, డిండి ఎత్తిపోతల పథకాలకు ప్రభుత్వం తగినన్ని నిధులు




కేటాయించకపోవడం వల్ల పనులు నత్త నడకన సాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సొరంగ మార్గం ఇంకా 10 కిలోమీటర్లు మిగిలే ఉందని ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం పనులు పూర్తి కాలేదని చెప్పారు. ఈ ప్రాజెక్టుల పూర్తి కోసం సిపిఎం నిరంతరం ఆందోళన చేస్తుందని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఎడమ కాలువతోపాటు డిస్ట్రిబ్యూటర్లు, లిఫ్టుల మరమ్మతులు చేయుటకు మూసి ప్రాజెక్టులో పూడిక తీసి కుడి, ఎడమ కాలువల రిపేరు, ఆధునికరణకు నిధులు కేటాయించాలన్నారు. యాదాద్రి ధర్మల్ పవర్ ప్రాజెక్టులో భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేస్తామని చెప్పారు. మిర్యాలగూడలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగా రెడ్డి, ఆయూబ్, నాయకులు కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, మాతంగి సోమయ్య, మహమ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రక్షణ చట్టం (అట్రాసిటీ) తీసుకురావాలి

**-బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్ కి విజ్ఞప్తి చేసిన బీసీ నేత లింగంగౌడ్...**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి, నవంబర్ 09:**




ఈమధ్య కాలంలో తరచుగా బీసీలపై దాడులు జరిగి కులం పేరుతో కుల వృత్తులను,కులాలను తిడుతూ వేధింపులకు గురిచేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీలకు రక్షణ చట్టం తీసుకురావాలని బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ ని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని బీసీ కులాలను కించపరుస్తూ మాట్లాడుతున్నారని గ్రామాభివృద్ధి కమిటీల పేరుతో కొన్ని కులాలను గ్రామ బహిష్కరణ చేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. కొన్ని గ్రామాలలో రజకులు తప్పకుండా బట్టలు దక్కాల్సిందేనని గ్రామ అభివృద్ధి కమిటీ తీర్మానం చేసి అలా బట్టలు ఉతకని రజకులను గ్రామ బహిష్కరణ చేసిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు ప్రభుత్వం వీటిని అన్నింటిని దృష్టిలో పెట్టుకొని బీసీల కోసం ప్రత్యేక చట్టం రూపొందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బడే సబ్ పాల్గొన్నారు

# చివర గింజ వరకు కొంటాం..

**-మద్దతు ధర ఇస్తాం..రైతులు అధైర్య పడొద్దు**

**-డిసెంబర్ పూర్తి లోగా పెండింగ్ లో ఉన్న 13 వేల కోట్ల రుణమాఫీ చేస్తాం..**

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**తరంగాలు/పాలేరు ఆర్సీ, నవంబర్ 9:**

రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా 61 మంది కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ లబ్ధిదారులకు రూ. 61,07,076 ల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ వరి పంట సాగు చేసిన రైతులు నిర్భయంగా ఉండాలని,చివరి గింజ వరకు మద్దతు ధరపై ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,అదే విధంగా సన్న వడ్లకు క్వింటాకు అదనంగా 500 రూపాయలు చెల్లిస్తామని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల పట్ల ఎలా వ్యవహరించాయో అందరికీ తెలుసన్నారు. ప్రజా ప్రభుత్వం రైతులు,మహిళలు, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ఉన్న అప్పులు తీరుస్తూ,ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని,మరో 13 వేల కోట్లు మాఫి చేయాల్సి ఉందని, డిసెంబర్ నెలాఖరు నాటికి పెండింగ్ రుణమాఫీ చేస్తామని అన్నారు. నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం వచ్చిన పది నెలల వ్యవధిలో 57 వేల పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని,గ్రూప్-1,గ్రూప్- 2, గ్రూప్- 3 పోస్టుల భర్తీకి పరీక్షలను నిర్వహించామని, డిసెంబర్ నెలలో వారికి ఉద్యోగాల అపాయింట్మెంట్ ఆర్డర్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో ఇటీవల వరదల్లో మృతి చెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుమారులు షేక్ యూసుఫ్, షేక్ షరీఫ్ లకు కూసుమంచి మండల కేంద్రంలో ఇండ్ల స్థల పట్టాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, కూసుమంచి మండల తహసిల్దార్ కరుణ శ్రీ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చేయూత



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**

తిమ్మంపేటకు చెందిన పోలు వెంకన్న కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కేసముద్రం టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తోటి యూనియన్ సభ్యులు అందరూ 12,400 ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిలుముల మహేష్,ఉపాధ్యక్షులు పింగిలి సంతోష్,కార్యదర్శి నాగుల్ మీరా,కోశాధికారి నాగనబోయిన నరసయ్య, మరియు కార్యవర్గ సభ్యులు సుంకరబోయిన నాగన్న,గణేష్,మహేష్,తాజ్,నాగోల్ పాషా,సభ్యులు అనిల్,చందు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## రిటైర్డ్ హెచ్.ఎం మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన గంట సంజీవరెడ్డి



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండల కేంద్రంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ పూజారి మల్లయ్య (70) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మరణించగా,మల్లయ్య పార్థివదేహానికి మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.అలాగే వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,కేసముద్రం స్టేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల మురళి, బనిశెట్టి వెంకటేష్,పెద్దగోని రవి,శేఖర్,సట్ల అజయ్ తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబానికి మేకల వీరన్న యాదవ్ బియ్యం పంపిణీ



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం విలేజ్ చైతన్య నగర్ కాలనీకి చెందిన కొమ్ము ముత్తమ్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే.కాగా విషయం తెలుసుకుని వారి కుటుంబానికి టిపిసిసి ఓబీసీ సెల్ జిల్లా వర్కింగ్ మేకల వీరన్న యాదవ్ బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాసాడి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యుడు బైరు వెంకన్న ,గ్రామ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కత్తెరసాల శ్రీనివాస్, గ్రామ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ యనమాల మహేందర్,మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు బుర్ర ధర్మారెడ్డి, బోళ్ల కటయ్య, గుబ వెంకన్న, కీర్తి సంపత్, కీర్తి సారయ్య, కొల్లూరి స్వామి, పెండ్యాల లక్ష్మణ్, సిగ్గం రామచంద్రు, పందుల సారయ్య ,ఎస్.కె యాకుబి, వల్లందాస్ దేవదానం, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎలాంటి తప్పులు లేకుండా "పూర్తి వివరాలు నమోదు చేయాలి"

**-సర్వేను తహసీల్దార్లు, ఎంపీడీఓలు నిరంతరం పర్యవేక్షించాలి...**
**-ఎన్యుమరేటర్లకు పుర, గ్రామపంచాయతీ సిబ్బంది పూర్తి సహకారం అందిచాలి**
**ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు,రేషన్ కార్డు,పట్టాదారు పాస్ పుస్తకం తదితర వివరాలను అందుబాటులో పెట్టుకోవాలి**
**-సర్వే వివరాలు గోప్యంగా ఉంటాయి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందొద్దు**
**-వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా...**







**తరంగాలు ప్రతినిధి /సంగెం, నవంబర్ 9:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లు ఎలాంటి తప్పులకు తావు లేకుండా పూర్తి వివరాలు నమోదు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. శనివారం వరంగల్ జిల్లా సంగెం మండలం తిగరాజుపల్లి,గవిచర్ల గ్రామాల్లో పర్యటించి కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పరిశీలించారు.ఈ సందర్భంగా మొదటి రోజు వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎన్యూమరేటర్లను కలెక్టర్ అడిగి తెలుసుకుని ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు మరియు ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సర్వే నిర్వహిస్తున్నట్లు గ్రామాల్లో ముందుగా దండోరా వేయించాలని, నమోదు అనంతరం ఇంటికి స్టిక్కర్లు అతికించాలని సూచించారు. సర్వేను తహసీల్దార్లు, ఎంపీడీఓలు నిరంతరం పర్యవేక్షిస్తూ సూచనలు చేయాలన్నారు. ఎన్యుమరేటర్లకు పుర, గ్రామపంచాయతీ సిబ్బంది పూర్తి సహకారం అందిచాలని సూచించారు. ఉపాధ్యాయులు పాఠశాల సమయం ముగిసిన తర్వాత సర్వేలో పాల్గొనాలని అన్నారు. సర్వేలో భాగంగా ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని, శనివారం నుండి ప్రభుత్వం నిర్దేశించిన ఫారం లో సామాజిక,ఆర్థిక,విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ మరియు కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా దాదాపు 57కు పైగా అంశాలలో వివరాలను పొందుపరచాలని అన్నారు. ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా రూపొందించడానికి అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు,రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తదితర వివరాలను తమ వద్ద ఉంచుకొని సర్వే కోసం వచ్చే ఎన్యూమరేటర్లకు అందించి వివరాలను నమోదు చేయించుకోవాలని కోరుతూ, సర్వే వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సిపిఓ గోవిందరాజన్,తహసీల్దార్ రాజ్ కుమార్,ఎంపిడిఓ రవి , గణకులు తదితరులు ఉన్నారు.

# సామాజిక న్యాయం కులగణనతోనే సాధ్యం!

**-ఎవరు ఎంతో..వారికి అంత అనేదే సరైన ధర్మం**
**-వివక్షత ఏరూపంలో ఉన్న రూపుమాపాలి**
**-అందరి అభివృద్ధే...దేశాభివృద్ధి**
**-కేయూ జేఏసీ నాయకులు మంద విక్రమ్**

**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కుల వివక్షత దేశాభివృద్ధికి గొడ్డలి పెట్టు వంటిదని,వివక్షత ఏ రూపంలో ఉన్న దానిని రూపుమాపడానికి ప్రతి ఒక్కరు కృషి చేసినప్పుడే అన్ని కులాలు,అన్ని వర్గాలు అభివృద్ధి చెంది తద్వారా దేశం అభివృద్ధి పదంలో పయనించే అవకాశం ఉంటుందని కేయూ జేఏసీ నాయకులు,కాకతీయ యూనివర్సిటీ జర్నలిజం పూర్వ విద్యార్థి మంద విక్రమ్ అన్నారు.రాష్ట్రంలో చేపడుతున్న కులగణన స్వాగతించదగిన అంశమని అన్నారు.దేశంలో కుల గణన 1931 సంవత్సరంలో చేసి ఇప్పటివరకు చేయకపోవడంతో ప్రజల అభివృద్ధి కై అనేక ఆటంకాలు జరుగుతున్నాయని అన్నారు.దేశ అభివృద్ధిపై కుల వ్యవస్థ ఎంతో ప్రభావితం నేటికీ చేస్తూ ఉందని అన్నారు.అనేక సంవత్సరాలుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంటున్న కులాలపై,కుల వ్యవస్థ ప్రభావం ఎంతగానో ఉంటుందని తెలిపారు.దేశ పురోగతికి కుల వ్యవస్థ కూడా గొడ్డలి పెట్టు వంటిది అవడంవల్ల కుల గణన చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు.ఇట్టి కుల గణన ఒక రోగికి ఎక్సరే, బాడీ చెకప్ లా పనిచేస్తుందని అన్నారు.తద్వారా రోగికి సమస్య ఎక్కడ ఉందో,అలాగే సమాజంలోని ఎటువంటి కులాలు అభివృద్ధికి నోచుకోవడం లేదో తేటతెల్లమయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే సమాజంలోని ప్రతి ఒక్కరి దుర్భర పరిస్థితి తెలిసి అభివృద్ధి ఏ విధంగా చెందాలో ఒక అవగాహన వచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.కుల వివక్షత దేశంలో తీవ్రమైన సమస్య అని ప్రభుత్వ రంగ సంస్థలలోనే కాకుండా,ప్రైవేటు రంగ సంస్థలలో కూడా దీని



ప్రభావం ఉంటుంది కావున ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్లు తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.రాజ్యాంగ అంతిమ లక్ష్యాలు అందరూ అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది అనేది నిజమయ్యే అవకాశం ఉంటుందని తెలియజేశారు. సంపద కొద్దిమంది దగ్గరే కేంద్రీకరింపబడి ఉండి అనేకమంది దుర్భర జీవితాన్ని నేటికి కూడా అనుభవిస్తున్నారనీ,సంపద వికేంద్రీకరించినప్పుడే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కుల గణన చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.బలహీన, అణగారిన వర్గాలకే కాకుండా అందరికీ కులగనన ఉపయోగపడుతుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న కుల గణన వల్ల దేశంలోనీ అన్ని రాష్ట్రాలకు ఒక దిక్సూచిలా ఇట్టి కుల గణన ఉంటుందని అభిప్రాయపడ్డారు.

## ఇంటింటి కుటుంబ సర్వే



**తరంగాలు/ రఘునాథపల్లి, నవంబర్,9**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా రఘునాథపల్లి మండలంలోని 36 గ్రామాలలో ఇంటింటా కుటుంబ సర్వే నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా రఘునాథపల్లి మండలంలోని పలు గ్రామాలలో అధికారులు పర్యవేక్షించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేలో ప్రజల సందేహాలను నివృతి చేయడంలో సర్వే సిబ్బంది సంయమనాన్ని పాటించాలని అన్నారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా వ్యవహరించాలని అన్నారు.అనంతరం ఎన్యూమరేటర్ల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :**
నర్సంపేట మున్సిపాలిటీకి చెందిన జాటోతు సునీల్ కుమార్ కు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ.60 వేలు మంజూరయ్యాయి.నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం జాటోతు సునీల్ కుమార్ కు నర్సంపేట మున్సిపాలిటీ 1వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి లక్కర్స్ రమేష్ రూ. 60వేల చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపెల్లి కిష్టయ్య, శ్రీరామ్ శెట్టి రాజు,బిట్ల మనోహర్,చిలువేరు కమలాకర్,మేక వెంకన్న, మల్లేశం,ఎరుకల రమేష్, బత్తుల శివకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధురాలి అనుమానస్పద మృతి...

**-24 గంటల్లో కేసు చేదిస్తామని డి.ఎస్.పి రాజశేఖర్ రాజు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
వేములపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంగాపురం గ్రామంలో నవంబర్ 8న 75 ఏళ్ల వృద్ధురాలు లక్ష్మమ్మ అనుమానస్పద స్థితిలో మరణించింది. ఈమె ఆలకుంట దుర్గయ్య పెద్ద కుమారుడు మరియు కోడలు వద్ద నివాసం ఉంటున్నారు. రోజువారీగా ఉదయం 9 గంటలకు పనికి వెళ్లిన కుమార దంపతులు సాయంత్రం 5 గంటలకు తిరిగి ఇంటికి వచ్చినప్పుడు, లక్ష్మమ్మను ఇంటి వరండాలో అనుమానాస్పదంగా పడి ఉండగా, చెవికి ఉండవలసిన దిద్దులు, నల్లపూసల గొలుసు లేకుండా కనిపించారు. దీనిపై వారు గ్రామ పెద్దల సహకారంతో వెంటనే వేములపల్లి పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న ఎస్పీ ఆదేశాల మేరకు వేములపల్లి ఎస్సై వెంకటేష్, మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు మరియు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు సంఘటన స్థలాన్ని సందర్శించారు. ప్రాథమిక దర్యాప్తులో వృద్ధురాలి శరీరంపై గాయాలు ఏవీ లేకపోవడం గమనించబడింది. ఇంటి చుట్టూ మూడు వైపులా పొరుగువారి ఇళ్లు ఉండగా, ఇది మెయిన్ రోడ్డు కి సమీపంగా ఉంది. సంఘటన స్థలంపై నిర్దిష్ట విచారణ జరుపుతున్నామని పోలీసులు తెలిపారు.

ఈ సంఘటన స్థలంలో గేటు వద్ద ఒక చెవిదిద్దు లభించడం విచారణలో కీలక ఆధారంగా కనుగొనబడింది. డి.ఎస్.పి రాజశేఖర్ రాజు మీడియాతో మాట్లాడుతూ, వృద్ధురాలి మృతి పట్ల అన్ని కోణాల్లో విచారణ చేపట్టాము. 24 గంటల్లో ఈ కేసును పూర్తి వివరాలతో చేదిస్తామని అని అన్నారు.

# హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై పోలీసుల దాడి

**-ఆగ్రహంతో మండిన నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై పోలీసులు అమానుషంగా దాడి చేసిన ఘటనను నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దళిత బంధు లబ్ధిదారులకు రెండో విడత ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే నేరమా అంటూ కోటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులను ప్రభుత్వం ప్రశ్నిస్తే, పోలీసుల చేత నేరుగా దాడులు చేయించడమేనా?ఇది ఇందిరమ్మ రాజ్యమా? ప్రజల కోసం పోరాడే ప్రతినిధులను ఇంత విచక్షణారహితంగా పోలీసులు లక్ష్యంగా చేయడం గర్హనీయం. కౌశిక్ రెడ్డి ఎమ్మెల్యే అని చూడకుండా అమానుషంగా దాడి చేయడం న్యాయవిరుద్ధం, అని కోటిరెడ్డి వ్యాఖ్యానించారు.రేవంత్ రెడ్డి ప్రోద్భలంతో ఈ దాడి – బీఆర్ఎస్ సైనికులు వెనుకడుగు వేయరంటూ హెచ్చరిక కౌశిక్ రెడ్డిపై దాడి వెనుక రేవంత్ రెడ్డి హస్తం ఉందని ఆరోపిస్తూ, కోటిరెడ్డి తన తీవ్ర నిరసన తెలిపారు. బీఆర్ఎస్ సైనికులు ఈ తాటాకు చప్పుళ్లకు భయపడే వారికాదు. ప్రజల హక్కుల కోసం ఎప్పటికీ నిలబడతారు," అని కోటిరెడ్డి తెలిపారు. పోలీసులపై చర్యలు తీసుకుని, అరెస్టైన కార్యకర్తలను విడుదల చేయాలి కౌశిక్ రెడ్డిపై దాడికి పాల్పడిన పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, అరెస్టైన బీఆర్ఎస్ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని కోటి రెడ్డి డిమాండ్ చేశారు.

# రాష్ట్రంలో బీసీ ఉద్యోగుల హక్కుల కోసం విద్యుత్ బీసీ సంఘం విజ్ఞాపన

**-ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ కి వినతిపత్రం**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం తరపున రాష్ట్రంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న బీసీ ఉద్యోగులు తమ హ ఁందర్భంగా ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్సీ సాయం కోరుతూ వినతిపత్రాన్ని సమర్పించారు.

**వినతిపత్రంలో ముఖ్యాంశాలు:**

1. కులగణన పారదర్శకత: తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జనగణనలో కులగణనను ఎటువంటి అవకతవకలు లేకుండా పూర్తిగా పారదర్శకంగా నిర్వహించవలసిందిగా కోరారు.
2. బీసీ ఉద్యోగులకు రిజర్వేషన్లు: విద్యుత్ శాఖ, ఆర్టీసీ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులైన బీసీ వర్గాలకు, ఎస్సీ, ఎస్టీ వర్గాల మాదిరిగా, పదోన్నతులలో రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.
3. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల మినహాయింపు: బీసీ వర్గాలకు అట్రాసిటీ కేసుల నుండి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.
4. సీపీఎస్ రద్దు: ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ సమయంలో ఆర్థిక భద్రతను అందించేందుకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్న విజ్ఞప్తిని వ్యక్తం చేశారు.
5. ఆర్.టి.జన్ కార్మికుల గుర్తింపు: విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి ఆయా రూల్స్ అమలుచేయాలని కోరారు.
6. పెన్షన్ స్కీమ్: కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు వేగంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో విద్యుత్ బీసీ సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ మారం శ్రీనివాస్, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మసన శ్రీనివాస్, నల్గొండ జిల్లా బీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాపోలు పరమేష్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దశరథ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి హిందూ మతోన్మాదాన్ని అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తుంది

**-ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమయ్యింది**

**-సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోతినేని సుదర్శన్ రావు**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
భారతీయ జనతా పార్టీ దేశంలో హిందూ మతోన్మాదాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తుందని, అయోధ్యలో జరిగిన ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూసిన బిజెపి అభ్యర్థిని ప్రజలు తిరస్కరించాలని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విమర్శించారు.ఖానాపూరం హవేలీ 8వ మండల మహాసభ సందర్భంగా 2005లో మణుగూరు లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మహాసభలకు వెళ్లి తిరిగి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన ఆరుగురు అమరవీరుల జ్ఞాపకార్థంగా నిర్మించిన స్థూపాన్ని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఆవిష్కరించారు .అనంతరం స్థూపం వద్ద పార్టీ జెండాని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు బుగ్గ వీటిసరళ ఆవిష్కరించారు. అక్కడి నుండి ప్రదర్శనతో టేకులపల్లి గ్రామంలో జరిగిన మహాసభ ప్రాంగణానికి మహాసభ ప్రారంభ సూచకక పార్టీ జెండాని సీనియర్ నాయకులు పెద్ది నాగయ్య ఆవిష్కరించారు అనంతరం అమర పోయిన శివరాం ప్రసాద్ నగర్ లో జరిగింది ప్రారంభ సభకు అధ్యక్ష వర్గంగా అమరబోయిన అంజని జట్ల ఆనందరావు కొంగరి నవీన్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు ఈ సభలోసిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ దేశంలో మోడీ అధికారంలోకి వచ్చాక నల్లధనం మొత్తం బయటికి తీస్తానని ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు జండన్ ఖాతా ద్వారా ఎకౌంట్లో వేస్తానన్నాడని,ొ ండోసారి అధికారంలోకి వచ్చాక నల్లధనం వెలికితీయ పోక దేశ సంపదను దోచుకున్న బడా పెట్టుబడిదారులకు కాపాడే ప్రయత్నం చేశాడని ఆరోపించారు.మతం పేరుతో కల్లోలాలు సృష్టించి దేశంలో హిందూ మతోన్మాదాన్ని అడ్డం పెట్టుకొని బిజెపి రాజకీయం చేస్తుంది అన్నారు .మూడోసారి జరిగిన ఎన్నికల్లో అయోధ్యలో రామ్ మందిరం అడ్డం పెట్టుకొని ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు తిరస్కరించి అక్కడ బిజెపి అభ్యర్థిని ఓడించడం జరిగింది అని అన్నారు జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ఆరు గారెంటీలు అమలు చేస్తానని వాగ్దానం చేసింది కానీ చేసిన ఏ ఒక్క వాగ్దానం పూర్తిగా అమలు చేయడంలో విఫలమైంది కార్మికులకు కనీస వేతనం అమలు చేయడంలేదు కులగరణ పేరుతో ప్రజల సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు.అనంతరం కార్యదర్శి నివేదికను పార్టీ మండల కార్యదర్శి దొంగల తిరుపతరావు ప్రవేశపెట్టారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు య శ్రీకాంత్,మాచర్ల భారతి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ వెంకటేశ్వరరావు వై విక్రం జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య ఎర్ర శ్రీనివాసరావు రాళ్లపల్లి కృష్ణ బండారు రమేష్ పారుపల్లి ఝాన్సీ, నవీన్ రెడ్డి ఎంఏ జబ్బార్, స్థానిక నాయకులు పార్టీ మండల కమిటీ సభ్యులు,పార్టీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం పార్టీ నూతన కమిటీని 20 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన మండల కార్యదర్శిగా దొంగల తిరుపతిరావుని తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మహాసభలో త్వరలో జరగబోయే డివిజన్ మహాసభకు 56 మంది ప్రతినిధులను ఎంపిక చేయడం జరిగింది.

# వైరా మున్సిపాలిటీ అభివృద్ధి అంశాలపై అఖిల పక్ష నాయకులతో చర్చ

**-వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వైరా పట్టణ అభివృద్ధి పనులపై ప్రణాళిక అంశాలపై అఖిల పక్ష నేతలతో చర్చించినారు.వైరా పట్టణ అభివృద్ధి కొరకు అఖిల పక్ష నేతలు కలిసికట్టుగా కృషి చేస్తామని ఎమ్మెల్యే మా సంపూర్ణ మద్దతు ఇస్తామని చెప్పినారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి,బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ జైపాల్, టీడీపీ వైరా నియోజకవర్గ ఇన్చార్జి చెరుకూరి చలపతి, టీడీపీ మండల అధ్యక్షులు కిలారీ సురేందర్, సిపిఐ మండల కార్యదర్శి యమల గోపాలరావు, న్యూ డెమోక్రసీ యలదండి బాబు, వైరా మున్సిపాలిటీ పాలకమండలి సభ్యులు,మున్సిపాలిటీ అధికారులు కమిషనర్ చింత వేణు,వైరా ఎమ్మార్వో శ్రీనివాసరావు,సర్కిల్ ఇన్స్పెక్టర్ యన్ సాగర్,మున్సిపాలిటీ డిఈ,నరేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాసంలో పుణ్యక్షేత్రాలకు మధిర డిపో నుండి స్పెషల్ బస్సు సర్వీసులు




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:మధిర :**
కార్తీక మాసం సందర్భంగా మధిర డిపో నుండి అన్నవరం ,పంచారామాలు,అరుణాచలం కు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ డి.శంకర్ రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. అన్నవరం:నవంబర్ 10, 17, 24 వ తేదీల లో 64516 సర్వీస్ నెంబర్ తో డీలక్స్ బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు.అదేవిధంగా పంచారామాలైన అమరావతి,భీమవరం,పాలకొల్లు,సామర్లకోట ద్రాక్షారామం క్షేత్రాలకు నవంబర్ 10,17,24 తేదీలలో 64570 సర్వీసు నెంబర్ తో డీలక్స్ బస్సులు ఏర్పాటు చేశామని, అన్నవరం, పంచారామాలకు www.tgsrtbus.in వెబ్సైట్ ద్వారా ముందస్తు సీట్లు రిజర్వేషన్ చేసుకోవాలని కోరారు. 40 మంది ప్రయాణికులు (భక్తులు) ఉన్నట్లయితే వారు అడిగిన తేదీలలో పుణ్యక్షేత్రాలకు బస్సులు సమకూరుస్తామని అన్నారు. శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తులు సౌకర్యార్థం అద్దె ప్రాతిపదికన సూపర్ లగ్జరీ బస్సులు ఇవ్వనున్నట్లు ఆయన తెలియజేశారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

**-రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సతీష నారాయణ ఉద్యానవన శాఖ అధికారి సంగీత లక్ష్మి**



**తరంగాలు/నర్సంపేట ఆర్సి నవంబర్ 9:**
ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు పొందవచ్చు అని రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సతీష నారాయణ,ఉద్యానవన శాఖ అధికారి సంగీత లక్ష్మి అన్నారు.శనివారం దుగ్గొండి మండలం పోనకల్ గ్రామం లోని రైతు బుసరి బాబురావు ఆయిల్ ఫామ్ క్షేత్రం లో జిల్లా జనసేన ఆద్వర్యం లో రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రైతులతో కలిసి అధికారులు ఆయిల్ పామ్ తోటను పరిశీలించి రైతు అవలంబిస్తున్న విధానాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా ఆయిల్ పామ్ సాగు చేసే రాష్ట్రాలలో తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని అన్నారు.కొత్తగా ఆయిల్ సాగు కు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను వివరించారు.నూతనంగా వేసే రైతుల అప్లికేషన్ తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ జి యం సతీష్ నారాయణ్,ఫీల్డ్ ఆఫీసర్ అనిల్ కుమార్ దేవరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యాద్రి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా ఎంపీ చామలకి ఆహ్వాన పత్రిక అందజేత



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో మత్స్యాద్రి కొండపైన వెలిసినటువంటి శ్రీమన్నారాయణశ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శ్రీ స్వామివారి దేవస్థానంలో నవంబర్ తేదీ10-11-2024 నుండి తేదీ 15-11-2024 వరకు జరిగేబ్రహ్మోత్సవాలకు స్థానిక భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామలకిరణ్ కుమార్ రెడ్డిని కలిసి సన్మానించి బ్రహ్మోత్సవ ఆహ్వానం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు,గ్రామపెద్దలు కొమ్మారెడ్డి,నరేష్ రెడ్డి, అర్చక,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాధపురంలో సమగ్ర,కులగణన సర్వే

**-సర్వేలో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :**

రాష్ట్రవ్యాప్తంగా శనివారం నుండి అధికారులు జరుపుతున్న సమగ్ర,కులగణన సర్వేలో పాల్వంచలో డీసీఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో జరిగిన సమగ్ర సర్వేలో కొత్వాల పాల్గొని,ప్రసంగిస్తూ బలహీనవర్గాలకు అన్ని విధాలా తోడ్పాటు లభించే విధంగా సమగ్ర సర్వే ఏర్పడిందన్నారు. సామాజిక,ఆర్థిక, విద్య, ఉద్యోగ,రాజకీయ సమగ్ర కుల సర్వేతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వివేక్, మండల పంచాయతీ అధికారి నారాయణ,పంచాయతీ సెక్రటరీ సాయిరాం, మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న,కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి,ధర్మసోత్ చిన్న రాములు, కామచారి,బాదర్ల జోషి,తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన మాజీ వార్డు సభ్యులు



**తరంగాలు,దుగ్గొండి,09నవంబర్:**

కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ వార్డు సభ్యులు శనివారం బీజేపీలో చేరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో మెజారిటీ స్థానాలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.భారతీయ జనతా పార్టీ దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్ అధ్యక్షతన వెంకటాపురం గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ 4వ వార్డ్ మెంబర్ పొగాకు విగ్నేష్ గౌడ్ బీజేపీలో చేరగా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి భారతీయ జనతా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో వార్డు మెంబర్స్,సర్పంచ్ అభ్యర్థులుగా యువతకే ఎక్కువ ప్రాధాన్యత కల్పించి,భారతీయ జనతా పార్టీలో చేరే వారందరికీ సముచిత స్థానం కల్పించి మెజార్టీ గ్రామాలను కైవసం చేసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల ప్రధాన కార్యదర్శి చేల్పూరి రాజు,మండల సీనియర్ నాయకులు నూతనకంటి శ్రీను,ఏరుకొండ కర్ణాకర్,తిమ్మాపురం శ్రీనివాస్,బొమ్మగాని రమేష్,పొగాకు దేవేందర్, తిమ్మాపురం శ్రీనివాస్,నీలం రాజు,రాదారపు అశోక్, ముఖ్య నాయకులు,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతు పడించిన పంటకు బోనస్ కై నిలదీయండి

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**





రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో రైతు పండించిన పంటకు క్వింటాలకు 500 బోనస్ ఇస్తానన్న హామీని అమలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు.కేసముద్రం,కల్వల గ్రామాలలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జెండాలను ఆవిష్కరించారు.నవంబర్ 1 నుంచి 9 వరకు అమరవీరుల వర్ధంతి సభల వారోత్సవాలలో భాగంగా కేసముద్రం లో ఆవుల కట్టయ్య, కల్వల లో జంపాల రాంప్రసాద్ లు జండా ఆవిష్కరణ చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు పండించిన పంటకు ప్రతి క్వింటాలకు 500 బోనస్ ఇస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఇంకా 50 శాతం అమలు కానీ రెండు లక్షల రైతు పంట రుణమాఫీని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.రైతు పండించిన పంటలను దళారీలు బ్రోకర్స్ ద్వారా కాకుండా ప్రభుత్వ రంగ సంస్థ చే కొనుగోలు చేయాలని దళారీల బారిన పడకుండా కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.రైతు భరోసా చిన్న,సన్నకారు రైతులకు ఇస్తూ వారిని ప్రోత్సహించే విధంగా కాకుండా నిరుత్సాహపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వ విధాన ఉందని అన్నారు.రాష్ట్రంలో రుణమాఫీ అమలు కాక కొత్త రుణాలు అందక ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల ఇష్టారాజ్యంగా అధిక వడ్డీలకు ఇస్తూ రైతులను అవస్థల పాలు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం రోజుకు తీరుగా మాట్లాడుతూ కాలయాపన చేస్తుందని అన్నారు.కే ంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగానికి ప్రజానీకానికి ఇచ్చిన హామీలు మరిచి హిందూ మతోన్మాదాన్ని ప్రోత్సహించు చర్యలను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని అన్నారు.భారత రాజ్యాంగం అది ఇచ్చిన హక్కులను కాలు రాస్తున్న మోడీ సర్కార్ విధానాలపై సమస్యల పోరాటాలు చేయాలని అన్నారు.మండల నాయకులు కందాల రంగయ్య అధ్యక్షత వహించగా మాస్ లైన్ జిల్లా నాయకులు కుంజంపల్లి వీరన్న,సంయుక్త మండలాల కార్యదర్శి పైండ్ల యాకయ్య డివిజన్ నాయకుల ఆవుల కట్టయ్య మండల నాయకులు బొమ్మగానే ఎల్లయ్య,పెరుమల జానకి రాముడు, జక్కుల యాకయ్యలు, రాంప్రసాద్, నందీశ్వర్, సతీష్, మహేందర్, సారయ్య,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం మద్దతు ధరకు తక్కువ కొంటే కఠిన చర్యలు..





**-ఎమ్మెల్యే -బి ఎల్ ఆర్**

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం నందు నల్గొండ జెసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలసి శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బి ఎల్ ఆర్ ధాన్యం కొనుగోలు విషయం పై మిర్యాలగూడ రైస్ మిల్లరర్స్ తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే-బి ఎల్ ఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు కొనుగోలు చేసిన రైస్ మిల్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం రకాన్ని , మరియు తేమ శాతాన్ని బట్టి మద్దతు ధర కంటే తగ్గకుండా ధరలను నిర్ణయించాలని మిల్లర్స్ కి సూచించారు. అలాగే రైతులు కూడా ధాన్యం తేమ విషయంలో గానీ ధర విషయంలో గాని ఎలాంటి సందేహాలు ఉన్నా కూడా మీకు అందుబాటులో అగ్రికల్చర్ అధికారులు, మేము ఉంటాము. మాకు తెలియజేయండి మేము మీ తరుపున మిల్లుకు వచ్చి చెక్ చేస్తామని అన్నారు.రైతులు కూడా ఎవ్వరూ తొందర పడకండి ధాన్యం మిల్లర్స్ కొనుగోలు చేయకపోతే ఐకెపి సెంటర్స్ లో తీసుకెళ్ళండి అక్కడ అన్ని రకాల ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేయడంతో పాటు సన్న రకం వోడ్లకు 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో మీడియటర్స్ నీ నమ్మి రైతులు మోసపోకండి నేరుగా మిల్లర్ తో గాని ఐకెపి సెంటర్ లో గాని అమ్ముకోవాలని అన్నారు.అలాగే ధాన్యం కొనుగోలు విషయంలో ఎవరు ఎలాంటి అసత్య ప్రచారాలు చేసి రైతులను బయందోనలకు గురి చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు, పౌర సరఫరాల శాఖ అధికారులు, ఎమ్మార్వో, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు..

# ఫీజు బకాయిలు విడుదల చేయాలి

**-ఏఐఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున**





**తరంగాలు ప్రతినిధి/కరీంనగర్, నవంబర్ 9:**

ఏఐఫ్ డి స్ కరీంనగర్ జిల్లా కమిటీ సమావేశం కరీంనగర్ పట్టణంలోనీ వాగేశ్వరి డిగ్రీ కళాశాల ఆవరణలో ఏఐఫ్ డి ఎస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గడ్డం శ్రీకాంత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున హాజరై మాట్లాడుతూ..రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారయ్యిందని, గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థ భ్రష్టుపట్టించింది. విద్యార్థుల సమస్యల పరిష్కారం చేయడంలో వైఫల్యం చెందిన విషయాలను కాంగ్రెస్ పార్టీ ఆసరాగా తీసుకొని ఎన్నికల సమయంలో మరియు వివిధ సందర్భాల్లో మేము అధికారంలోకి వస్తే సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తాం అని కాంగ్రెస్ నాయకులు చెప్పడం జరిగింది.విద్యార్థి, యువత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీవ్రమైన కృషి చేసారు. ఎట్టకేలకు కాంగ్రెస్ అధికారం చేపట్టి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారు. విద్యాశాఖ కూడా ముఖ్యమంత్రి దగ్గరే పెట్టుకున్నాడు.కానీ అధికారంలోకి వచ్చి పది నెలలు పూర్తి అవుతున్న కూడా విద్యారంగంలో ఉన్న సమస్యలపై ఇంతవరకు ఒక్క సమీక్ష సమావేశం కూడా నిర్వహించని పరిస్థితిలో ఉన్నారు. సాక్ష్యాత్తు విద్యాశాఖ రేవంత్ రెడ్డి వద్ద ఉండటం వలన రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని అందరూ భావించారు కానీ నేడు దానికి భిన్నంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ప్రాధమిక పాఠశాల మొదలుకొని విశ్వవిద్యాలయాల వరకు అనేక సమస్యలతో విద్యార్థులు కొట్టుమిట్టాడుతున్నారు. గురుకులాల్లో ఉన్న విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురైతున్నారు. అద్దెభవనాలలో కొనసాగుతున్న వాటికి ప్రభుత్వం అద్దె చెల్లించకపోవడంతో వారు వాటికి తాళాలు వేయడం జరిగింది. విద్యార్థులు స్వచ్ఛందంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తున్న అధికారుల్లో చలనం కూడా లేదని, సాంఘిక, సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలు పరిష్కారం చూపకపోవడం, నాణ్యతతో కూడిన భోజనం పెట్టకపోవడంతో అనేక మంది విద్యార్థులు అనారోగ్యబారిన పడటం, ఇవన్ని సమస్యలు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు 7,800 కోట్లు బకాయిలు మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో దాదాపు 13 లక్షల మంది విద్యార్థులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు.తమ కోర్సులు పూర్తి అయినా కూడా కళాశాల యాజమాన్యాలు తమ యొక్క ధ్రువపత్రాలు ఇవ్వకపోవడంతో వారు ఉన్నత చదువులకు మరియు ఉద్యోగాలకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారు. కావున రేవంత్ రెడ్డి తక్షణమే విద్యారంగంపై సమీక్ష నిర్వహించి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు లేని పక్షంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఏఐఎఫ్డిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీకాంత్,జిల్లా నాయకులు అభిరామ్,మహేష్ మనోజ్,తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# సమగ్ర కుటుంబ సర్వేలో ఇండ్ల జాబితా పూర్తి

**-సమగ్ర కుటుంబ సర్వేకు జిల్లాలో 5 లక్షల 3411 ఇండ్ల గుర్తింపు**

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**తరంగాలు ఆర్సీ /నల్గొండ, నవంబర్ 9:** సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా ఇండ్ల జాబితాను పూర్తి చేయడం జరిగిందని,శనివారం నుండి కుటుంబ వివరాల సేకరణను ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.సమగ్ర కుటుంబ సర్వే పై శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా ప్రతినిధులు సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహణకు 3970 ఎన్యుమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేశామని, ఇందులో గ్రామీణ ప్రాంతంలో 3131, పట్టణ ప్రాంతంలో 839 ఎన్యుమరేషన్ బ్లాక్లు ఉన్నాయని చెప్పారు. 3832 మంది ఎన్యుమరేటర్లు, 386 మంది సూపర్వైజర్ లను నియమించడం జరిగిందని తెలిపారు.జిల్లాలో మొత్తం 5 లక్షల 3411 ఇండ్లను గుర్తించడం జరిగిందని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే చారిత్రక కార్యక్రమామని, భవిష్యత్తులో సమగ్ర కుటుంబ సర్వే ద్వారా సేకరించిన డేటా వివిధ కార్యక్రమాలను సవ్యంగా నిర్వహించేందుకు ఉపయోగపడుతుందని అన్నారు.సర్వే కోసం ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రజలు ఆధార్, ధరణి,బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని,దీని వల్ల ఎలాంటి ఇబ్బంది లేదని, సమగ్ర కుటుంబ సర్వే సమాచారం అంతటిని గోప్యంగా ఉంచడం జరుగుతుందని,ఎవరికి ఈ సమాచారాన్ని ఇవ్వడం జరగదని,అలాగే ప్రశ్నల ద్వారా సేకరించిన వివరాలను జాగ్రత్తగా భద్రపరచడం జరుగుతుందని, అన్ని వివరాలు డేటా ఎంట్రీ నమోదు చేసి భద్రపరుస్తామని తెలిపారు.ఇందుకు మండల, మున్సిపల్ స్థాయిలలో అందుబాటులో ఉన్న సుమారు 2,835 డేటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించామని, అవసరమైతే మరి కొంతమందిని గుర్తిస్తామని చెప్పారు.ఎన్యుమరేటర్లు దగ్గరుండి డేటా ఎంట్రీ చేయిస్తారని చెప్పారు.సమగ్ర కుటుంబ సర్వే వివరాలకు ఇంక్రిప్షన్ కోడ్ ఉంటుందని, అందువల్ల ఈ వివరాలన్నీ ఆటోమేటిగగా గోప్యంగా ఉంటాయన్నారు.సర్వేకు సంబంధించి ప్రజలను ప్రభుత్వం ఇలాంటి ఓటిపి చెప్పమని అడగడం,లేదా లింకు పంపించడం వంటివి ప్రభుత్వం తరపున చేయదని,బ్యాంక్ ,ఆధార్ నంబర్ల వల్ల ఎలాంటి దుర్వినియోగం కాదని స్పష్టం చేశారు.సమగ్ర కుటుంబ సర్వే వివరాలు సూక్ష్మస్థాయిలో పనికి వస్తాయని,అన్ని రెసిడెన్షియల్ ఆవాసాలలో వీటిని సేకరించడం జరుగుతుందని, శాస్త్రయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అందరూ సహకారం



అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ మీడియా ప్రతినిధుల సమావేశానికి సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు,ఆర్డిఓ అశోక్ రెడ్డి, సిపిఓ వెంకటేశ్వర్లు ,మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, తదితరులు హాజరయ్యారు.

# బాధలు మావి,వసూళ్లు వాళ్ళవి

**-చందా పేరుతో పదిలక్షల వసూళ్లు**

**-డబ్బులు అడిగినందుకు గెంటేశారు**

**-పోలీసులను ఆశ్రయించిన దక్కని ఫలితం**

**-విలేకరుల సమావేశంలో బాధితులు**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** కరెంటు షాక్ తో 70% కాలిపోయిన శరీరంతో ఉన్న కొడుకును కాపాడుకునేందుకు కన్నీరు మున్నీరవుతూ తల్లిదండ్రులు హుటా హుటిన ఖమ్మం,నుండి మెరుగైన వైద్యం కోసం,కొడుకు ప్రాణాలు కాపాడుకోవడం కోసం హైదరాబాదు వెళ్లి రెండు మూడు నెలలుగా ఉన్నదంతా ఖర్చు పెట్టుకుంటూ కొడుకు ప్రాణాలు దక్కించుకునేందుకు చేస్తున్న ప్రయత్నం ఒకటైతే.. చందాల పేరుతో వాళ్ళ కొడుకు ఫోటో పెట్టి కొందరు పది లక్షల వరకు వసూళ్ళు చేసుకున్న వైనం మరొకటి.ఆ విషయం తెలిసి అడిగినందుకు.. దిక్కున్న కాడ చెప్పుకో పో అని కిరాయికి ఉన్న ఇంటిలో నుండి గెంటి వేశారని పెంతల శోభ ఆవేదన వ్యక్తం చేసింది.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడారు. ఖమ్మం రూరల్ మండలం,శ్రీ సాయి గణేష్ నగర్, రోడ్ నెంబర్ 14 లో శోభ తన భర్త మధు ఇద్దరు పిల్లలతో కలసి పోట్ల శ్రీనివాసరావు ఇంట్లో ఏడు వేలు అద్దె చెల్లిస్తూ గత రెండు సంవత్సరాలుగా నివాసం ఉంటూ చిన్నపాటి కిరాణం నడుకుంటున్నారు.ఈ క్రమంలో జూలై 4న డాబాపై ఆడుకుంటున్న తమ కుమారుడు భారత్ (9) కు ఇంటి పైన ఉన్న 33/11 కెవి విద్యుత్ తీగలు తగలడంతో 70% శరీరం కాలిపోయింది. విగత జీవిగా పడిఉన్న తమ కుమారున్ని చూసి హుటాహుటిన ఖమ్మం ఆస్పత్రికి, అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తీసుకువెళ్లి సుమారు పది లక్షల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికీ ప్రాణం దక్కింది కానీ సగం కాలిపోయిన ఎడమ కాలు తీసేసారని, కుడికాలుకు కూడా శస్త్ర చికిత్స చేస్తే నడవలేని స్థితిలో ఉన్న కొడుకును అంటిపెట్టుకొని ఉంటూ సొంత ఊరు సత్యనారాయణపురం నుండి డబ్బులు కూడపెట్టుకుంటూ వైద్యం కోసం మా బాధలు మేము పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసింది.కరెంట్ షాక్ విషయమై శ్రీ సాయిగణేష్ నగర్ లో కిరాయి కుంటున్న ఇంటి యజమాని పోట్ల శ్రీనివాసరావు, నరేందర్ రెడ్డి,రమేష్,ప్రసాద్ లు మా బాబు ఫోటో పెట్టి కరెంట్ షాక్ తగిలిన బాబుకు దాతలు సహాయం చేయాలని గ్రూపుల్లో పోస్టు పెట్టి సుమారు పది లక్షల వరకు వసూళ్లు చేశారని ఆరోపించింది.దాతలు ఇచ్చిన డబ్బులు అడిగినందుకు ఒక లక్ష, 22వేలు ఇచ్చి మిగతావి ఇవ్వకుండా పోలీస్ కేసు ఎందుకు పెట్టావని..? మిగతా డబ్బులు ఇవ్వము ఏం చేసుకుంటావో చేసుకో.. పో అని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించింది.అంతేకాకుండా ప్రతి నెల కిరాయి కట్టుకుంటూ ఉన్న ఇంటిలో నుండి సమాచారం ఇవ్వకుండా నిర్దాక్షిణ్యంగా సామాన్లు అన్ని బయటపడేసి ఇబ్బందులకు గురిచేస్తూ భయపెడుతున్నారని ఇట్టి విషయమై పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన కాలయాపనం చేస్తూ తిప్పుకుంటున్నారని వాపోయింది.జిల్లా అధికారులు స్పందించి,విచారణ చేసి బాబు ఫోటోతో దాతలు నుండి నలుగురు వసూళ్లు చేసిన పది లక్షల సొమ్మును ఇప్పించి కొడుకు సంపూర్ణ ఆరోగ్యానికి సహకరించి న్యాయం చేయాలని, బంగారం,నగదు,ఖరీదైన వస్తువులతో కూడిన సామాన్లు ఇంట్లో నుండి బయట పడేసిన ఇంటి యజమానిపై చర్యలు తీసుకోవాలని వేడుకొంది.ఈ విలేకరుల సమావేశంలో భర్త మధు,కొడుకు భరత్ లు ఉన్నారు.

# జర్నలిస్ట్ వైఆర్ టీవీ రంజిత్ అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

**-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**తరంగాలు/నర్సంపేట ఆర్సీ ,09నవంబర్:** జర్నలిస్ట్ వైఆర్ టీవీ రంజిత్ అక్రమ అరెస్టును నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఖండించారు.నర్సంపేట నియోజకవర్గం దుగ్గొండి మండలంలోని తొగరాయి గ్రామానికి చెందిన వైఆర్ టీవీ జర్నలిస్టు రంజిత్ నిజాన్ని నిర్భయంగా మాట్లాడుతూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని,ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తప్పు ఏంటని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అనే స్థాయిని మరిచి అసభ్య పదజాలం వాడుతున్నాడని మండిపడ్డారు.సీఎం రేవంత్ పై ఎలాంటి కేసులు పెట్టాలి,ఏ విధంగా శిక్షించాలని అన్నారు.ప్రశ్నించేవారు అంటే రేవంత్ రెడ్డికి ఎందుకంత భయం అని,ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని,రాష్ట్రంలో ఎవరు ప్రశ్నించినా వాళ్లపై అక్రమ కేసులు పెడుతూ,దాడులు చేస్తున్నారని వాపోయారు.ఈ 11 నెలల పాలనలో ఎంతోమంది జర్నలిస్టుల పైన అక్రమ కేసులు నిత్యకృత్యం అయ్యాయని అన్నారు.ముఖ్యమంత్రి చేసే దద్దమ్మ పనులను నిలదీసినందుకే జర్నలిస్ట్ రంజిత్ ను నిర్బంధించారని ఆరోపించారు.వెంటనే రంజిత్ ను విడుదల చేయాలని,అక్రమ కేసులను ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బెల్ట్ షాపులపై పోలీసుల దాడులు

**-రూ.55,630 విలువ గల 52లీటర్లు మద్యం సీజ్**

**తరంగాలు/ రఘునాథపల్లి నవంబర్,9** రఘునాథపల్లి మండల కేంద్రంలోని రామన్నగూడెం గ్రామంలో శనివారం సాయంత్రం ఏఎస్ఐ బత్తిని గట్టుమల్లు, యుగేందర్ పెట్రోలింగ్ చేయుచుండగా రామన్నగూడెం గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా బెల్టు షాపు నడుపుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు రామన్నగూడెం గ్రామానికి వెళ్లి కాసర్ల భాస్కర్ రెడ్డి బెల్టు షాపులో తనిఖీ చేయగా 52లీటర్లు మద్యం పట్టుకున్నారు. ఈమద్యం యొక్క విలువ సుమారు రూ.55,630 ఉంటుందని, దీంతో మద్యం సీజ్ చేసి కేసు నమోదు చేస్తున్నామని ఎస్సై డి.నరేష్ తెలిపారు.

## ఆపరేషన్ చెబుత్ర లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో డీఎస్పీ కె. రాజా శేఖర్ రాజు ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు






**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి :** మిర్యాలగూడ ఆపరేషన్ చెబుత్రలో భాగంగా మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజా శేఖర్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం అర్ధరాత్రి 5 ప్రదేశాలలో ఒకేసారి అకస్మాత తనిఖీలు నిర్వహించారు. మిర్యాలగూడ పట్టణంలోని అనుమానాస్పద ప్రాంతాలలో రాత్రి సమయంలో ఆకస్మిక తనిఖీలు జరిపి, అనుమానాస్పదంగా రోడ్లపై తిరుగుతున్న 32 వాహనాలతో పాటు 42 మంది వ్యక్తులను పట్టుబడడమైనది.వాహనాల డాక్యుమెంట్లను ఖచ్చితంగా పరిశీలించి, సరైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడమైనది. అనుమానిత వ్యక్తులకు కౌన్సెలింగ్ కూడా అందించి, రాత్రి సమయంలో అవసరం లేకుండా రోడ్లపై తిరగడం వంటి ఆచరణల పట్ల వారిని అవగాహన కల్పించారు.ఈ ఆపరేషన్లో మిర్యాలగూడ వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పీఎస్ ఇన్స్పెక్టర్లు మరియు వారి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని, పట్టణంలో శాంతి భద్రతలను పరిరక్షించే దిశగా చర్యలు చేపట్టడం జరిగింది.

## రైతులు పండించిన వరి ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

**-రైస్ మిల్లర్లు కొనుగోలు చేయకపోయినా రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదు**

**-వర్దన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి**



**తరంగాలు ప్రతినిధి/ వర్దన్నపేట,09నవంబర్:** ఆరుగాలం కష్టించి పండించిన పంటను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వర్దన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి అన్నారు. శనివారం వర్దన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడతూ రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను రైస్ మిల్లర్లు కొనుగోలు చేయకపోయినా రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు అండగా ఉండాలని ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయమై వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వరంగల్ జిల్లా కలెక్టర్ ను కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు.

## సమగ్ర సర్వేకు సంబంధించిన సామాగ్రిని అందించిన ఇంచార్జీ ఎంపీఓ ఎల్మీనేటి లోకేశ్వర్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ పరిషత్ ఇంచార్జి అధికారి మండల పరిషత్ కార్యాలయా సూపరింటెండెంట్ ఎల్మీనేటి లోకేశ్వర్ రెడ్డి శనివారం రోజు అన్ని బ్లాకుల్లోని ఎన్యుమరేటర్స్ కి సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ గణన సర్వే ఫారాలకు సంబంధించిన సామాగ్రిని అందించారు. ఎన్యుమరేటర్స్ సమగ్రంగా ఫారం లోని జాబితా పరిశీలించి తప్పులు లేకుండా నింపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీలో చేరికలు



**తరంగాలు/నల్లబెల్లి, 9నవంబర్ :** భారతీయ జనతా పార్టీ నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి గోకుల రాణా ప్రతాపరెడ్డి సమక్షంలో టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు,మండల అధ్యక్షులు వల్లే పర్వతాలు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బోట్ల ప్రతాప్ భారతీయ జనతా పార్టీలో చేరారు.వారికి బిజెపి కండువా కప్పి గోగుల రాణా ప్రతాపరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద,మధ్య తరగతి ప్రజల కోసం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకలకు ఆకర్షితులై ,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంపై నమ్మకంతో ప్రజలు బీజేపీ వైపు అడుగులు వేస్తున్నారని అన్నారు.రాబోయే రోజులలో నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసే విదంగా గ్రామస్థాయి నుండి పార్టీని పటిష్టం చేస్తామన్నారు.భవిష్యత్తులో అన్ని వర్గాల ప్రజల సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేసి,రాబోయే స్థానిక ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో అధిక స్థానాల్లో విజయం సాధించే దిశగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు బచ్చు వెంకటేశ్వర్ రావు,తడుక వినయ్ గౌడ్,జిల్లా నాయకులు ఎరుకొండ కరుణాకర్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

**మున్సిపల్ కమిషనర్ సుదీర్ కుమార్,చైర్ పర్సన్ అంగోతు అరుణ**



**తరంగాలు ప్రతినిధి/ వర్దన్నపేట,09నవంబర్:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు పట్టణ ప్రజలు అధికారులకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సుదీర్ కుమార్,చైర్ పర్సన్ అంగోతు అరుణ కోరారు.శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మున్సిపల్ చైర్ పర్సన్ అంగోతు అరుణ,మున్సిపల్ కమీషనర్ సుధీర్ కుమార్ పాల్గొని తగు సూచనలు,సలహాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో 1 నుండి 12 వార్డులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా మునిసిపల్ పరిధిలో ఉన్న వార్డులో 24 ఎన్యుమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేసి 24 మంది టీచర్లు,మున్సిపల్ అధికారులు ఎన్యుమరేటర్లను నియమించడం జరిగిందన్నారు.వారికి సహాయకులుగా మున్సిపల్ సిబ్బంది కేటాయించడం జరిగిందని,150 కుటుంబాలకు ఒక్క ఎన్యూమరేటర్ ను నియమించుకోవడం జరిగిందని తెలిపారు.10 మంది ఎన్యుమరేటర్లకు 1 సూపర్ వైజర్ లో 24 మంది ఎన్యుమరేటర్లకు 3 సూపర్ వైజర్లను కేటాయిస్తూ వారికి ట్రెనింగ్ ఇచ్చి 6,7,8 తేదీలలో ఇంటింటికి తిరుగుతూ ఇంటింటికి స్టిక్కరింగ్ వేసి 3712 కుటుంబాలను గుర్తించడం జరిగిందని తెలిపారు.గుర్తించిన కుటుంబాల ఇంటికి వెళ్లి రోజుకు 10 కుటుంబాల వివరాలు సేకరిస్తు సర్వే చేయడం జరుగుతుందన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆసరాగా కేహెచ్ఆర్ ఫౌండేషన్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం కోరటికల్ గ్రామంలో కారంపూడి శాంతమ్మ వయస్సు 90 సంవత్సరాలు ఆనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని కోరటికల్ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, బీఆరెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు చిన్నం ఇస్తారి, గౌడ సంఘం మాజీ అధ్యక్షులు బస్వ వీరస్వామి,కులపెద్దలు సుల్తాన్ సత్తయ్య ,ఎలగందుల మధుసుధన్, శ్రీరాముల సత్యనారాయణ, ఎలగందుల భాస్కర్, శ్రీరాముల దత్తు, అర్చన పెల్లి నగేష్, కోమటి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-సర్వే పట్ల ప్రజల అపోహలు తొలగిస్తూ అవగాహన కల్పించాలి**

**-సర్వేలో గుర్తించిన కుటుంబ వివరాలను ఆన్ లైన్ లో పొందుపరచాలి**

**-ఖమ్మం నగరంలోని సారధి నగర్ లో జరుగుతున్న ఇంటింటి సర్వేలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఖమ్మం జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ ఖమ్మం నగరంలోని సారధి నగర్ లో ఎన్యూమరెటర్లు, అధికారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ జరుగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు.సర్వే జరిగే సమయం సంబంధిత ప్రజలకు ముందుగానే తెలిసేలా ప్రచారం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వేను సకాలంలో ప్రారంభించాలని, ప్రతి కుటుంబం దగ్గర సంపూర్ణంగా వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా సేకరించాలని, ప్రజల నుంచి సేకరించిన వివరాలను ఎప్పటికప్పుడు తప్పులు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.సర్వే పట్ల ప్రజలకు ఉన్న అపోహలను తొలగిస్తూ అవగాహన కల్పించాలని,ఈ సర్వే కారణంగా ఎటువంటి ప్రభుత్వ పథకాలు కట్ కావని ప్రజలకు తెలియజేయాలని,సర్వే సంబంధిత వివరాలు సక్రమంగా నమోదు చేయాలని ప్రజలు ఈ సర్వేలో పాల్గొనడానికి ప్రోత్సహిస్తూ అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.సర్వేలో ప్రతి కుటుంబం పాల్గొనాలని ఏ ఒక్క ఇంటిని వదలకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని,సర్వే సమయంలో ఎటువంటి సమస్య తలెత్తిన వెంటనే పై అధికారులకు ఎన్యుమరేటర్లు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మోదుగుబావిగూడెంలో బిజెపి సభ్యత్వ కార్యక్రమం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మోదు బావిగూడెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రాూమంలో బీజేవైఎం మండల జనరల్ సెక్రెటరీ లోడి మహేష్ గౌడ్, భూతు అధ్యక్షులు బబ్బురి వీరస్వామి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న కష్టాలను పరిశీలించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు పడుతున్న కష్టాలను తెలుసుకోవడానికి పరిశీలనకు వచ్చిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి. వారితోపాటు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు యాదవ్,మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్,గూడూరు నారాయణరెడ్డి,తదితర నాయకులు పాల్గొన్నారు.

# కార్తీక మాసం సందర్భంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలి

**-మధిర టౌన్ ఎస్సై ఎన్.సంధ్య**





**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం మధిర :** కార్తీక మాసం సందర్భంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలని మధుర టౌన్ ఎస్సై ఎన్.సంధ్య మహిళలకు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్తీక మాసం సందర్భంగా ఎక్కువగా టెంపుల్ కి వెళ్తా ఉంటారు.వెళ్లే సమయాలలో బంగారు ఆభరణాలు ధరించి వెళ్ళేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని,చైన్ స్నాచింగ్, దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో తీకోవలసిన జాగ్రత్తల గురించి మధిర శివాలయం దగ్గర మహిళలకు అవగాహన కలిగించడం జరిగింది. చైన్ స్నాచింగ్, దొంగతనాలు బారిన పడకుండా మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మధుర టౌన్ ఎస్ఐ ఎన్.సంధ్య వివరించారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గా డాక్టర్ ప్రభాకర్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని అనసూయ ఫంక్షన్ హాల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఖాళి ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అశోక్ సమక్షంలో యాదాద్రి భువనగిరి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా కే ప్రభాకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఇందిరా, కార్యదర్శిగా డాక్టర్ కృష్ణ చైతన్య, సహయ కార్యదర్శిగా డాక్టర్ రాజ్ కుమార్, కోశాధికారిగా డాక్టర్ కిరణ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్గా డాక్టర్ సుమంత్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన జిల్లా కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ విజయభార్గవ్, డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ రాధాకృష్ణమూర్తి, డాక్టర్ కళ్యాణ్, డాక్టర్ నవీద్, డాక్టర్ తహెరా, డాక్టర్ మహిత, డాక్టర్ కరణ్, డాక్టర్ జమీమా,డాక్టర్ అనిల్ రెడ్డి, డాక్టర్ పాండు, డాక్టర్ కిరణ్మయి , డాక్టర్ సురేష్, డాక్టర్ ద్విజా, డాక్టర్ మధు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ కార్పొరేషన్ చైర్మన్ గా ఉండవల్లి శ్రీదేవి నియామకం

**-హర్షం వ్యక్తం చేసిన రాంబాబు**



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** ఆంధ్రప్రదేశ్ మాదిగ వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్గా తాడికొండ మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి నియామకం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ కురగంటి రాంబాబు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ గా ఉండవల్లి శ్రీదేవి ని నియమించటం పట్ల నారా చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలియజేశారు. మాదిగ జాతి కి ఆమె సేవలు చాలా అవసరం అన్నారు. మాదిగ ల సంక్షేమం కోసం రాబోయే రోజుల్లో ప్రజలందరికీ అందుబాటులో ఉంటారని సామాజిక న్యాయంతో ముందుకు వెళ్తారని మాదిగల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారని ఈ సందర్భంగా ఆశాభవాన్ని వ్యక్తం చేశారు.

# యాదగిరిగుట్టలో సీఎం రేవంత్ పర్యటన ఉపయోగం లేనిది

**-మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన ఉపయోగం లేనిది.రెండు గంటలు దేవాలయ, వైటీడీఏ అధికారులు కేసీఆర్ 95శాతం పనులకు రూ. 1200కోట్లు ఖర్చు చేసిన అంశాలను ప్రజంటేషన్ చేశారు. రూ.300కోట్లు కేటాయిస్తే పనులు పూర్తి అవుతాయని అధికారులు చెబితే సీఎం రేవంత్ రెడ్డి కనీసం నోరు మెదపలేదు. గతంలో కేసీఆర్ 24సార్లు యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయాన్ని సందర్శించి వందల కోట్లు బడ్జెట్ కేటాయించారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి రెండు బడ్జెట్లలో రూపాయి కేటాయించలేదు. నిన్న ఆలయానికి వచ్చి పులిహోర, దద్యోజనం తిని వెళ్లారే తప్ప బడ్జెట్ కేటాయించలేదు. కేసీఆర్ ఆనవాళ్లు తుడిచే దమ్ము, ధైర్యం రేవంత్ రెడ్డికి లేదు. ప్రపంచంలోనే గొప్ప ఆలయంగా యాదాద్రి ఆలయాన్ని కేసీఆర్ తీర్చిదిద్దారు. రాబోయే తరానికి కేసీఆర్ గొప్పగా నిర్మాణం చేసిన యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం తరతరాలు గుర్తుంటుంది. ప్రజా పాలన, ఇందిరమ్మ పాలన కాదు. తెలంగాణ ప్రజలను హింసించే పాలన. యాదాద్రి ఆలయం, మూసీ వద్దకు వెళ్లె క్రమంలో ప్రతిపక్షాలను అరెస్టు ఎందుకు చేయించావు. యాదాద్రి ఆలయ పునః నిర్మాణంలో మిగిలిన పనులకు సీఎం రేవంత్ రెడ్డి డబ్బులు కేటాయించలేదు కానీ లక్ష 50వేల కోట్లతో అభివృద్ధి చేస్తావా. కనీసం దేవాలయ పరిసరాలను పరిశీలించకుండా పారిపోయావు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తారని ఆశతో ఎదురు చూస్తే కనీసం రూపాయి కేటాయించలేదు. యాదాద్రి భువనగిరి జిల్లా పై సీఎంకు ఎందుకింత వివక్ష అని ప్రశ్నించారు. కూలగొట్టుడు, కక్ష్య సాధింపు తెలిసినట్లు కొత్త ప్రాజెక్టులు కట్టడం, నిర్మాణాలపై శ్రద్ధ లేదు. రేవంత్ రెడ్డి రాక్షస పాలనకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బట్టలుడదీస్తారు. ఉమ్మడి జిల్లాలో రైతుల ధాన్యం కొనుగోలుకు రైసు మిల్లులు కేటాయించలేదు. ఇప్పటికే 70శాతం రైతులు ప్రయివేట్ వ్యక్తులకు వడ్లు అమ్ముతున్నారు. కేసీఆర్ పాలనలో ఎంత దాన్యం కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కొనుగోలు ఎంత చేశారనే అంశం త్వరలోనే లెక్కలు చెబుతారు. ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు సన్న ధాన్యం కొనుగోలు చేయలేదు. తక్షణమే సన్నాలు కొనుగోలు చేయాలి. ఇకనైనా రేవంత్ రెడ్డికి మంచి బుద్దినివ్వాలని శ్రీస్వామిని కోరుకుంటున్నాం. యాదగిరిగుట్టను చిన్నజీయర్ స్వామి ఇచ్చిన సలహా మేరకు యాదాద్రి అంటే బాగుంటుందని చెప్పారు కానీ యాదాద్రి అని ఏ జీవోలో లేదు. పరిపాలన అనుభవం లేక ఇక్కడికి వచ్చి యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మార్చినట్లు చెప్పి పోయారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పోలీసులు బాగున్నారు. ఇప్పుడు బాధపడుతున్నారు. తెలంగాణ జాతిపిత, పదేళ్ళు సీఎంగా ఉన్న కేసీఆర్ ను అసభ్యకరమైన బాషతో రేవంత్ రెడ్డి మాట్లాడటం అహంకారమైంది.రేవంత్ రెడ్డి నీ బాష, వ్యవహార శైలిని ప్రజలంతా గమనిస్తున్నారు. కేసీఆర్ ను టచ్ చేసే దమ్ము నీకు ఉందా రేవంత్ అంటు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రాక్షస పాలన చేస్తుంటే కేసీఆర్ ప్రజల్లోకి రావాలని తెలంగాణ సమాజం అంతా కోరుకుంటుంది. రేవంత్ రెడ్డి వస్తే యాదాద్రి ఆలయం చేసిన ఖర్చు ఎంత, కాన్వాయ్, హెలికాప్టర్, పోలీస్ బందోబస్తుకు ఖర్చు ఎంతనో ప్రభుత్వం చెప్పాలి. గతంలో కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధికి ఒక్క రూపాయి కేటాయించ లేదు. కానీ తెలంగాణాలో కేసీఆర్ సీఎం అయ్యాక 1200కోట్లు ఖర్చు చేశారు.గంధమల్ల ప్రాజెక్టుకు నిధులు కేటాయిస్తే ఇక్కడి ప్రజలు సంతోషించేవాళ్ళు. ఎక్కడ చూసిన రేవంత్ రెడ్డి రాక్షస పాలన కోసమే చర్చ జరుగుతుందని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, యూత్ అధ్యక్షుడు ముక్కెర్ల సతీష్, కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ బాబా, నాయకులు కొన్యాల నర్సింహారెడ్డి, దావూద్, గుండ్లపల్లి వెంకటేష్, సీస శేఖర్, దండబోయిన వీరేశం, సీస నర్సింహ, గడ్డం చంద్రం, గ్యాదపాక క్రాంతి తదితరులున్నారు.

# ఆర్డీవో మురళి అరెస్ట్...!

**-ఆర్డీఓ మురళిని తిరుపతిలో అరెస్ట్ చేసి ఏక కాలంలో తిరుపతి, మదనపల్లెలో గల ఆర్డీఓ మురళి ఇళ్లల్లో సోదాలు సయ్యద్ కరీముల్లా గారి మృతికి సంతాపం తెలిపిన సామినేని వెంకట కృష్ణ ప్రసాద్.**



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
జగ్గయ్యపేట పట్టణం, పెద్ద రామాలయం వీధిలో నివాసం ఉంటున్న సయ్యద్ కరీముల్లా అనారోగ్య కారణముతో మరణించారు. విషయం తెలుసుకున్న జనసేన యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ ,సయ్యద్ కరీముల్లా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఏసీబీ అధికారులు. మురళీతో మదనపల్లె రూరల్ పొన్నూటిపాళ్యం వీఆర్వో శేఖర్ ఇంట్లో కూడా ఏసీబీ అధికారుల సోదాలు.

# జగన్ పోలీసుల్ని బెదిరిస్తున్నారు

**-పవన్ కళ్యాణ్.**



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
ఆంధ్ర ప్రదేశ్: మాజీ సీఎం జగన్ పోలీసుల్ని బెదిరించేలా మాట్లాడుతున్నారని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు.తమను అరెస్టులు చేస్తే సప్త సముద్రాలు దాటి వచ్చి కూడా పగ తీర్చుకుంటామన్నట్లు మాట్లాడుతున్నారని, ఇది కచ్చితంగా పోలీసు వ్యవస్థను బెదిరించడమే అని తెలిపారు.రెండో విడత నామినేటెడ్ పోస్టులు పొందిన జనసేన నాయకులతో ఆయన సమావేశమయ్యారు. అందరినీ కలుపుకొని వెళ్లాలని, కుటుంబ సభ్యులను వివాదాల్లోకి లాగొద్దని సూచించారు.

# చదువే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలి





**-నల్గొండ జిల్లా కలెక్టర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి**
**-మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**





**తరంగాలు / నల్గొండ ఆర్సీ,నవంబర్ 9:**
చదువే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం ఆయన నల్గొండ జిల్లా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో సుమారు 37.95 కోట్ల రూపాయలతో నిర్మించనున్న అకడమిక్ భవనం,విద్యార్థినిల వసతి గృహం,అంతర్గత సిసి రహదారుల పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పనులన్నింటినీ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, ఇందుకు ఒక గొప్ప లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ముందుకెళ్లాలని అన్నారు. నల్గొండ జిల్లా కలెక్టర్ మహిళ అని ఆమెను స్ఫూర్తిగా తీసుకొని చదవాలని, అమ్మాయిలకు పిలుపునిచ్చారు.అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు.యూనివర్సిటీలో జిమ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయాన్ని ఉస్మానియా యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీలకు దీటుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇసుకున్నదని, ఇటీవల కాలంలో అన్ని కులాల విద్యార్థులకు ఒకే దగ్గర ఉండే విధంగా 150 నుండి200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ హాస్టల్లు కట్టిస్తున్నామని ,ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున వీటిని నిర్మిస్తున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి మాట్లాడుతూ ఐటీ శాఖ సహకారంతో,మహాత్మా గాంధీ యూనివర్సిటీలో నైపుణ్యాల అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేసేందుకు దృష్టి సారిస్తానని తెలిపారు.అలాగే యూనివర్సిటీ విద్యార్తినిలను దృష్టిలో ఉంచుకొని ప్రతివారం ఒక గైనకాలజిస్ట్ ను,జనరల్ ఫిజిషియన్ ను యూనివర్సిటీకి పంపించడం జరుగుతుందని చెప్పారు. అమ్మాయిలు బాగా చదువుకోవాలని, ప్రస్తుతం ప్రపంచాన్ని మహిళలు నడిపిస్తున్నారని తెలిపారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ఖాజా అల్తాఫ్ హుసేన్ మాట్లాడుతూ 254 ఎకరాలలో విస్తరించి ఉన్న మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో కొత్త అకాడమిక్ భవనాలతో పాటు, సైన్స్ భవనం అవసరము ఉన్నాయని,అంతేకాక బీఈడీ,లా, నైపుణ్యాల అభివృద్ధి సంస్థ వంటి కోర్సులు,వాటికి వసతులు కావాలని, ఇందుకోసం మొత్తం 350 కోట్ల రూపాయల ప్రతిపాదనలను రూపొందించడం జరిగిందని, వాటిని మంజూరు చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయం అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ రవికుమార్, ప్రొఫెసర్లు ,అసిస్టెంట్ ప్రొఫెసర్ తదితరులు పాల్గొన్నారు.

# కంప చెట్లతో రహదారి మూసుకొని పోవడంతో... వాహన ప్రమాదాలు వాహనదారులకు గాయాలు.




**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
యన్టీఆర్ జిల్లా నందిగామ మండలం గోళ్ళముడి రుద్రవరం గ్రామాల మధ్య శనివారం ఉదయం 9:45 నిమిషాలకు రుద్రవరం నుంచి గోళ్ళముడి ఆర్ అండ్ బి. రోడ్డుకి ఇరు ప్రక్కల కంప చెట్లు దట్టంగా పెరగటం వల్ల వాహనాలు ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకపోవడం వల్ల ఆక్సిడెంట్లు జరుగుతున్నాయి రోడ్డుకి ఇరువైపులా ఉన్న కంచెట్లు తొలగించకపోవడం సంబంధిత అధికారులు వార్షికమరుమత్తులు చేయకపోవడంతో ఈ ప్రాంతంలో తరచూ అనేకసార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా రహదారికి సంబంధించి ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకరమైన ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన వార్షిక మరమ్మతులు చేయాలని రెండు గ్రామాల ప్రజలు అధికారులను డిమాండ్ చేస్తున్నారు .

**ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా డూండి రాకేష్ నియామకంపై హర్షం వ్యక్తం చేసిన ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు.**



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
ఈ రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వెలువరించిన రెండవ నామినేటెడ్ జాబితాలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్టీఆర్ జిల్లా వాసి అయినటువంటి డుండి రాకేష్ ను నియమించడం పట్ల ఎన్టీఆర్ జిల్లా ఆర్య సంఘ తొలి అధ్యక్షులు బొగ్గవరపు వెంకట రాజారావు వత్సవాయిలో తన పరిపాలన కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి హర్షం వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఐటి శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ కి జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారులిఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ కమిటీ సభ్యులు చెన్నా బాలకృష్ణ, జిల్లా సంఘం ప్రాంతీయ కార్యదర్శి చిరునోముల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కారం శెట్టి నాగేశ్వరరావు, వత్సవాయి మండల సంఘం అధ్యక్షులు పోలా పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షులు గుర్రం హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ఈ నియామకం పట్ల కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలియజేశారు

# జాగ్రత్తగా వివరాలు పొందుపరచాలి...

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్,నవంబర్ 9:**
సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పక్కాగా నిర్వహిస్తూ గణకులు అందరి వివరాలు పొందుపరచాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. శనివారం వరంగల్ నగరం కాశిబుగ్గ ప్రాంతములో కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను పరిశీలించి పటిష్టంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గణకుల ద్వారా వివరాల సేకరణ తీరు, ఫారం లలో నమోదు చేసే వివరాలను పరిశీలించి సేకరణ పూర్తయిన వివరాలు గణకులకు అడిగి తెలుసుకుని, ఏమైనా ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు, ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో భాగంగా ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని, శనివారం నుండి ప్రభుత్వం నిర్దేశించిన ఫారం లో సామాజిక,ఆర్థిక,విద్య, ఉద్యోగ,ఉపాధి,రాజకీయ మరియు కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతున్నదని అన్నారు. నియమించిన ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అన్నారు.కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, సిపిఓ గోవిందరాజన్,ఉప కమిషనర్ కృష్ణారెడ్డి,తదితరులు ఉన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకుడు యాకాంతం జన్మదిన వేడుకలు"









**తరంగాలు ప్రతినిధి/ వర్దన్నపేట,09నవంబర్**

యువజన కాంగ్రెస్ నాయకుడు కుల్ల యాకాంతం పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం వర్దన్నపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్,ప్రెస్ క్లబ్,మండంలోని ల్యాబర్తి,బొక్కల గూడెం గ్రామాల్లో యువజన కాంగ్రెస్ నాయకులు కుల్ల యాకాంతం పుట్టినరోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేక్ కోసి మిఠాయిలు పంచి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్,అధ్యక్షులు



మల్లెపాక కుమార్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు యాకాంతం ను శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేసి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం యువజన కాంగ్రెస్ నాయకులు కృషి చేసి,పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు కత్తి వేణు,గడ్డం నాగరాజు,పసునూరి మురళి,సమ్మెట రాజు,వీరబోయిన రమేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ముంజ కృష్ణ,ఎర్ర శ్రీకాంత్,గోధుమల విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు

- -రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది
- -అన్నదాతలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం
- -ఎన్ని క్వింటాలు సన్న వడ్లు పండించినా క్వింటాలుకు రూ. 500బోనస్ ఇస్తాం
- -రైతును రాజు చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి
- -కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు





**వర్ధన్నపేట, 09నవంబర్**

అన్నదాతలకు అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని, బీఆర్ఎస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని,
రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు భరోసా ఇచ్చారు. శనివారం వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణతో కలిసి కిసాన్ కాంగ్రెస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా బొంపల్లి దేవేందర్ రావు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతన్నలు రాస్తారోకోలు,ధర్నాలు చేసినా పట్టించుకోని నాయకులు నేడు ప్రజా ప్రభుత్వంలో రైతులు పండించిన పంటకు మద్దతు ధరతోపాటు సన్నవడ్లకు ఎలాంటి షరతులు లేకుండా క్వింటాకు 500 బోనస్ అందిస్తుంటే ఓర్వలేక సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కొనుగోలు చేయకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని,రైతులకు భరోసా కల్పిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజా రంజక పాలన కొనసాగిస్తున్న రేవంత్ సర్కారుపై బీఆర్ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు నీతిమాలిన రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమని గుర్తు చేశారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గర్భకోశ వ్యాధుల చికత్స శిబిరం

**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట, 9నవంబర్**


వర్ధన్నపేట మండలం లోని రామోజీ కుమ్మరిగూడెం గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశు సంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాది నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి దమ్మన్నపేట పశువైద్యధికారి డా. ఏం. రాజేందర్ నాయక్ హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ లింగనిర్ధారణ వీర్యముతో కృత్రిమ గర్భధారణ చేయించినచో ఆడ దూడలు మాత్రమే పుట్టుతాయని దీనిని



రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ శిబిరం కు వచ్చిన పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితం గా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ శిబిరంలో 56పశువులు రాగా 26 ఎదకు రాని 22 దూడలకు నట్టల నివారణ మందులు,3 గెదేలకు కృత్రిమ గర్భధారణ, 16 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు.
గాలికుంటూ వ్యాది నివారణ టీకాలు పశువులకు వేశారు. ఈ శిబిరంలో ఎల్. ఎస్. ఏ,గడ్డల ఐలయ్య, గోపాలమిత్ర సూపర్వైజర్ వై,రాజేశ్వర్ రావు,గోపాలమిత్రులు మల్లెపాక సంపత్,సూదగోని గోపాల్ మైదం రజిత,గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

**-నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి**



**తరంగాలు/నర్సంపేట ఆర్సి, నవంబర్ 9**

దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ రాడం రమేష్ స్రవంతి దంపతుల కుమారుడు విజయ్ కుమార్ స్వాతి ల రెసెప్షన్ వేడుకకు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చుక్క రమేష్, బూర్గుల రవీందర్,బండారి ప్రకాష్,గ్రామ పార్టీ అధ్యక్షుడు రొట్టె రమేష్,ముఖ్య నాయకులు బూసాని రాజు, కొలిపాక భాస్కర్ వెంకటేశ్వర్లు. నిరంజన్ రెడ్డి,భరత్ రెడ్డి, సుందరపు బాలయ్య, రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలించిన ఎంపీడీవో ఎంపీ ఓ



**తరంగాలు/ పర్వతగిరి**

పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీ ఓ పాక శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లకు తగు సూచనలు చేశారు. అనంతరం ఎంపీడీవో శంకర్ నాయక్ మాట్లాడుతూ మండలంలో సుమారుగా 16 వేల ఇండ్లు ఉండగా 93 మంది ఎన్యూమరెటర్లు, 12 మంది సూపర్వైజర్లు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమంలో పనిచేస్తున్నారాన్నారు. రోజుకు 10 ఇండ్ల చొప్పున సర్వే చేపట్టి 15 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మాధవుడు, జి పి సిబ్బంది పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆద్వర్యం లో కస్తూర్బా విద్యార్థులకు శానిటరీ ప్యాడ్స్ పంపిణీ.






**తరంగాలు/పర్వతగిరి**

పర్వతగిరి మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం విద్యార్థినులకు లయన్స్ క్లబ్ హన్మకొండ ట్రై సిటి క్లబ్ ఆద్వర్యం లో శానిటరీ ప్యాడ్స్ మరియు బీపి ఆపరేటర్, థర్మల్ స్క్రీనర్, వేయింగ్ మిషన్ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ హన్మకొండ ట్రై సిటి క్లబ్ జిల్లా పీఆర్ఓ కటంగోరు రాంగోపాల్ రెడ్డి, జోనల్ చైర్మన్ గుండా వాసుదేవ్, పెట్లోజు సురేష్ బాబు ట్రై సిటి క్లబ్ ప్రెసిడెంట్ (రోళ్ళకల్ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ ఎం ) పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడ పిల్లలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని అన్నారు. విద్యార్థినులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎలాంటి సమస్యను అయిన మనసులో దాచుకోకుండా తమ టీచర్ల తో పంచుకోవాలని అన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదివి జీవితం లో ఉన్నత స్థాయిల్లో స్థిరపడాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కేజిబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా, సీఆర్టి లు MRC స్టాఫ్ గారె జయరాజ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

MOVIES TIME

ఆదివారం 10 ,నవంబర్ 2024

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఇంత అందానికి అవకాశాలు రావడంలేదే..

## -ఫ్యాన్స్ తెగ ఫీలవుతున్నారు




చాలా మంది హీరోయిన్స్ అందం, అభినయం ఉన్నా కూడా అవకాశాలు మాత్రం అందుకోలేకపోతున్నారు. అలాంటి వారిలో ఈషా రెబ్బ ఒకరు. పలు సినిమాల్లో చిన్న చిన్న రోల్స్ చేసుకుంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ భామ. అంతకు ముందు.. ఆ తరువాత.. సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ అమ్మడు. లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సినిమాలో చిన్న పాత్రలో కనిపించింది ఈ అమ్మడు. తొలి సినిమాతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ అమ్మడు. ఇక ఈ చిన్నది వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను ఆకట్టుకుంది. హీరోయిన్ గా బ్యాక్ టు బ్యాక్ అవకాశాలు అందుకున్న ఈ అమ్మడు అనుకున్నంత స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ఇక ఈ చిన్నది హీరోయిన్ గానే కాదు సెకండ్ హీరోయిన్ గాను సినిమాలు చేసింది. అరవింద సమేత వీర రాఘవ సినిమాలో తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ బ్యూటీ. కానీ ఈ భామకు అవకాశాలు మాత్రం రాలేదు చివరిగా ఈ చిన్నది మామా మశ్చీంద్ర సినిమాలో నటించింది. కానీ ఆ సినిమా కూడా నిరాశపరిచింది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.




# రేసు నుంచి తప్పుకున్న 'దేవకీ నందన వాసుదేవ

తెలుగు అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు మేనల్లుడు.. ప్రముఖ పారిశ్రామికవేత్త జయదేవ్ గల్లా తనయుడు అశోక్ గల్లా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం దేవకీ నందన వాసుదేవ జాంబిరెడ్డి, హనుమాన్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథనందిస్తుండగా.. గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం విడుదలకు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాను నవంబర్ 14న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఇదే రోజున టాలీవుడ్ నుంచి వరుణ్ తేజ్ మట్కాతో పాటు కోలీవుడ్ నుంచి సూర్య కంగువ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. దీంతో రెండు పెద్ద సినిమాల మధ్య ఈ సినిమా విడుదల కానుడటంతో మూవీపై ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని భావించిన మేకర్స్ తాజాగా మూవీ వారం రోజులకు వాయిదా వేశారు. ఈ సందర్భంగా కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను నవంబర్ 22న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ సినిమాలో అశోక్ గల్లా సరసన హీరోయిన్‌గా మాజీ మిస్ ఇండియా (2020) మానస వారణాసి నటిస్తుంది. నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబికా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ (ఎన్ఆర్ఐ) ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు సాయి మాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తుండగా.. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రానికి ప్రసాద్ మూరెళ్ల సినిమాటోగ్రాఫర్ కాగా తమ్మిరాజు ఎడిటర్. ఇక కార్తికేయ హీరోగా అర్జున్ జంధ్యాల చివరగా డైరెక్ట్ చేసిన గుణ 369 బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. ఈ సారి ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలని చూస్తున్నాడు అర్జున్ జంధ్యాల.

# ప్రభాస్‌కు మాత్రమే ఇది సాధ్యం



దేశంలోనే అత్యంత డిమాండ్ ఉన్న సూపర్‌స్టార్లలో ఒకరిగా అవతరించారు ప్రభాస్. 'బాహుబలి' ఫ్రాంచైజీ నుంచి నిన్నమొన్నటి 'కల్కి 2898ఏడీ' వరకూ ఆయన నటించిన ప్రతి సినిమా, వందలకోట్ల వసూళ్లను రాబడుతూ ప్రభాస్ స్టామినాను తెలియజేస్తూనే ఉంది. దేశవ్యాప్తంగా విమర్శలను ఎదుర్కొన్న 'ఆదిపురుష్' సైతం దాదాపు 450కోట్ల వసూళ్లను రాబట్టిందంటే ప్రభాస్ స్టామినా ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఆయన 'బాహుబలి 2' 1800కోట్ల వసూళ్లతో దేశంలోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఇప్పటికీ ఆ రికార్డును అందుకునే సినిమా రాలేదు. ప్రస్తుతం ఆయన జెట్ వేగంతో సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్', హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ', మరోవైపు సందీప్‌రెడ్డి వంగా 'స్పిరిట్', ఇంకోవైపు ప్రశాంత్‌నీల్ 'సలార్ 2'. ఇక నాగ్ అశ్విన్ 'కల్కి 2' ఇలాగూ ఉంది. వీటిలో కొన్ని షూటింగ్ దశలో ఉంటే.. కొన్ని ప్రీప్రొడక్షన్ దశలో ఉన్నాయి. ఇదిలావుంటే.. ఈ వేగాన్ని మరింత ఉధృతం చేసే దిశగా ప్రభాస్ అడుగులేస్తున్నారు.




# రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' టీజర్ రిలీజ్

జర్ టీజర్ ఎప్పుడు వస్తుందా అని వెయిట్ చేస్తున్న మెగా ఫ్యాన్స్‌కు తీపికబురునందిస్తూ.. టీజర్‌ను విడుదల చేశారు.గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్, దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. రామ్ చరణ్ – శంకర్ – దిల్ రాజు ట్రయోలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రమోషన్స్ స్టార్ చేసిన టీం తాజాగా టీజర్ కోసం ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో భారీ ఈవెంట్‌ను ప్లాన్ చేసింది. ఇక ఈ వేడుకలో రామ్ చరణ్‌తో పాటు కియారా అద్వానీ, దిల్ రాజు ఫ్యామిలీ, తదితరులు హాజరై సందడి చేశారు.బేసిక్‌గా రామ్ అంతా మంచోడు లేడు. కానీ వాడికి కోపం వస్తే.. వాడి అంతా చెడ్డోడు ఇంకొకడు ఉండడు అంటూ మాస్ డైలాగ్‌తో టీజర్ స్టార్ట్ అవుతుంది. ఇక గేమ్ ఛేంజర్ టీజర్ చూస్తుంటే.. రామ్ చరణ్ ఇందులో స్టూడెంట్‌గా, ప్రజల నేతగా, ఆఫీసర్‌గా రాజకీయ నాయకుడిగా నాలుగు పాత్రల్లలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా.. ఫస్ట్ టైం రామ్ చరణ్ పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో సినిమా చేస్తున్నాడు. ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగిన ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి.

# అందుకే అలాంటి సినిమాలకు దూరంగా ఉంటా



టాలీవుడ్ స్టార్ నటి సమంత తాజాగా హిందీ వెబ్‌సిరీస్ 'సిటాడెల్: హనీ బన్నీ'తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ సిరీస్ ఈ నెల 7 నుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ప్రస్తుతం సామ్.. ఈ సిరీస్ ప్రొమోషన్స్‌లో పాల్గొంటోంది. ఈ నేపథ్యంలో తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న సమంత.. సినిమాల్లో మహిళల పాత్ర గురించి మాట్లాడారు. మహిళా పాత్రలకు తక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని, మహిళలకు గుర్తింపు వచ్చేలా చేయడం నటిగా తన బాధ్యత అని అన్నారు. ఆడియన్స్‌ను తక్కువ అంచనా వేయకూడదని.. వారు అన్ని విషయాలను గమనిస్తుంటారని సమంత అన్నారు. అందుకే ఏం చేసినా బాధ్యతగా చేయాల్సి ఉంటుందన్నారు. తాను ఓ విషయానికి ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు.. దానికి సంబంధించి పూర్తి బాధ్యత తనపై ఉంటుందన్నారు. అందుకే సినిమాల్లో పాత్రను ఎంచుకునే సమయంలో ఆచితూచి అడుగు వేస్తానని తెలిపారు. ఎన్నో విషయాలు గురించి ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. ప్రస్తుత సమాజంలో మహిళలకు న్యాయమైన ప్రాతినిధ్యం ఉండాలని తాను భావిస్తున్నట్లు చెప్పారు. అందుకే సినిమాల్లో రెండు, మూడు సన్నివేశాలకే పరిమితమయ్యే పాత్రలకు తాను దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. యాడ్స్ విషయంలోనూ ఆలోచించి నిర్ణయం తీసుకుంటానని సామ్ చెప్పుకొచ్చారు. ఇక ఇదే కార్యక్రమంలో 'సిటాడెల్: హనీ బన్నీ'లో తన పాత్ర గురించి కూడా సామ్ మాట్లాడారు. ఈ సిరీస్‌లో నటించడం తనకు సవాల్‌గా అనిపించిందన్నారు. ఇందులో తన పాత్ర హీరోకు సమానమైనదని.. యాక్షన్ సన్నివేశాల్లోనూ హీరోతో సమానంగా చేసినట్లు చెప్పుకొచ్చారు. అయితే, ఇలాంటి అవకాశాలు అరుదుగా వస్తుంటాయన్నారు. అందుకోసం నటీనటులు చాలా మంది ఎదురుచూస్తుంటారని చెప్పారు. కానీ తనకు ఇలాంటి అవకాశాలు ఎన్నో వచ్చినప్పటికీ అందులో సెలక్టివ్‌గానే వెళు న్నట్లు సామ్ తెలిపారు. సమంత ప్రధాన పాత్రలో నటించిన స్పై యాక్షన్ సిరీస్ ' 'సిటాడెల్: హనీ బన్నీ'. ఇందులో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించారు. 'ది ఫ్యామిలీ మ్యాన్', 'ఫర్జీ' లాంటి విజయవంతమైన సిరీస్‌లను అందించిన రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించారు. ప్రియాంక చోప్రా నటించిన హాలీవుడ్ బ్లాక్ బస్టర్ వెబ్ సిరీస్ 'సిటాడెల్'కు రీమేక్‌గా ఈ సిరీస్‌ను తెరకెక్కించారు. ఈ సిరీస్‌లో కే కే మీనన్, సిమ్రాన్, సాకిబ్ సలీమ్, సికందర్ ఖేర్, సోహమ్ మజుందార్, శివన్‌కిత్ పరిహార్ మరియు కష్వీ మజ్ముందర్ తదితరులు ఇందులో కీలక పాత్రల్లో నటించారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**